RNI NO: TEL/TEL/2009/28544

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

సంపుటి : 18 సంచిక : 111

Vol : 18 Issue : 111



# పీపుల్స్ డైరీ

సమగ్ర వార్తా దినపత్రిక

విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

వరంగల్, గురువారం 25 జూన్ 2026
Warangal, Thursday 25 June 2026

పేజీలు : 08
వెల రూ : 4-00

Pages : 08
Price : 4-00

WANTED
పీపుల్స్‌డైరీ
దినపత్రిక తెలంగాణ & ఏపీలోని వివిధ జిల్లాల్లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సెంటర్లు
• హనుమకొండ • కరీంనగర్
• భూపాలపల్లి • పెద్దపల్లి/రామగుండం
• జనగామ • మహబూబాబాద్
• హైదరాబాద్ • నిజామాబాద్
Cell : 9493019044
9618509859

# పకడ్బంధీ ప్రణాళికలు



- 12 రాష్ట్రాల్లోని 315 జిల్లాలపై కేంద్రం స్పెషల్ ఫోకస్
- తీవ్ర వర్షాభావ జిల్లాలుగా వాటికి గుర్తింపు...
- కరువు బారినుంచి తప్పించుకునేందుకు చర్యలు
- భారత్‌పై ఎల్ నినో దెబ్బ మామూలుగా లేదుగా..

2వ పేజీలో..



# పేగుబంధం ప్రశ్నార్థకం..

- పుట్టిన శిశువును బాత్రూం వెటిలేటర్ నుంచి విసిరివేత
- హాస్టల్ బాత్రూంలో యువతి ప్రసవం
- జన్మనిచ్చిన చేతులే పసిగుడ్డును చదిమేశాయి...
- మంటగలిసిన మానవత్వం
- పసిబిడ్డపై ఇంత క్రూరత్వమా?
- సమాజాన్ని ఉలిక్కిపడేసిన ఘటన

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : కొంతమంది ఏ మాత్రం మానవత్వం లేకుండా చేసే కొన్ని సంఘటనలు వెలుగులోకి వచ్చినపుడు సమాజం మొత్తం ఉలిక్కిపడుతోంది. అప్పుడే పుట్టిన శిశువు కళ్లు కూడా తెరవకముందే.. ప్రాణాలు తీయడం అంటే ఎంత కర్కశత్వం. ఆ పని చేసింది కూడా ఆ బిడ్డను కన్న తల్లే అంటే.. ఆమెను కన్నతల్లి కాదు మానవ మృగమే అని పిలవచ్చు. క్షణకాలం సుఖం కోసం తప్పులు చేసి.. ఆ తప్పు కారణంగా పుట్టిన బిడ్డలను పుట్టగానే కడతేర్చుతున్న తల్లులు ఎందరో ఉన్నారు. అలాంటి ఘటనే తాజాగా హైదరాబాద్ నగరంలో చోటు చేసుకుంది. బాత్రూంలో బిడ్డకు జన్మనిచ్చిన ఓ యువతి.. ఎవరికీ తెలియకుండా వెంటిలేటర్ నుంచి బయటకు విసిరి.. ఆ చిన్నారి ప్రాణాలను చిదిమేసింది.

హైదరాబాద్ గోల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ సంఘటన ఇప్పుడు ప్రతీ ఒక్కరినీ కలిచి వేస్తోంది. అప్పుడే పుట్టి కళ్లు కూడా సరిగ్గా తెలియని ఆ అభం శుభం తెలియని పసికందు.. లోకాన్ని చూడకముందే.. (మిగతా 2లో...)

# ఎస్ఐఆర్‌పై గందరగోళం?



- ఉపాధికోసం వెళ్లిన వారి పరిస్థితేంటి?
- తెలంగాణలో నేటి నుంచి సర్ సర్వే
- గల్ఫ్ కార్మికుల్లో కొత్త టెన్షన్
- ఓటు హక్కుకు ముప్పు ఉంటుందా..?

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : దేశంలోని ఓటర్ల జాబితా సవరించడం కోసం కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) సర్వే తెలంగాణలో ఈ నెల 25 నుంచి ప్రారంభం కానుంది. పలు రాష్ట్రాల్లో ఇప్పటికే సర్వే పూర్తి కాగా.. తెలుగు రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాను సవరించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సిద్ధమైంది. ఈ ప్రత్యేక సమగ్ర సవరణ సర్వే విదేశాల్లో నివసిస్తున్న తెలుగు ప్రవాసీయులలో ఆందోళనకు కారణమవుతోంది. మరీ ముఖ్యంగా తెలంగాణ నుంచి చాలా మంది గల్ఫ్ దేశాల్లో బ్లూ కాలర్ ఉద్యోగాలు చేస్తున్నారు. దీంతో ఉపాధి కోసం వెళ్లిన లక్షలాది మంది తెలుగు ప్రజలకు ఈ ఓటర్ల నమోదు, జాబితా (మిగతా 2లో...)



# తెలంగాణ వ్యాప్తంగా వర్షసూచన

- వాతావరణ శాఖ అంచనాలు
- రాష్ట్రమంతా విస్తరించి ఉన్న నైరుతి
- ఇప్పటికైనా విస్తారంగా కురిసేనా
- ఆశగా ఎదురుచూస్తున్న అన్నదాత

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : రుతుపవనాలు తిరిగి విస్తరిస్తున్నాయి. ఈ నెల తొలి వారంలోనే రాష్ట్రానికి చేరిన నైరుతి మధ్యలో ముందుకు సాగలేదు. ఫలితంగా ఎండ తీవ్రత.. ఉక్కపోత పెరిగిపోయింది. కాగా, తాజాగా ద్రోణి ప్రభావంతో వర్షాలు కురుస్తున్నాయి. ఇక.. తాజాగా రుతుపవనాలు విస్తరిస్తున్నాయని.. రానున్న అయిదు రోజులు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. పలు జిల్లాలకు హెచ్చరిక చేసింది. రానున్న 24గంటల్లో నైరుతి రుతుపవనాలు రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తాయని హైదరా బాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈనెల 8న నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించినా .. అకస్మిక మార్పుల వల్ల ముందుకు సాగలేదని పేర్కొన్నది. తమిళనాడు, రాయలసీమ మీదుగా తెలంగాణ నుంచి మన్నార్ గల్ఫ్ వరకు ద్రోణి ఏర్పడటంతో మళ్లీ పుంజు కున్నాయని తెలిపింది.దీని ప్రభావంతో వచ్చే ఐదు రోజులపాటు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. వర్షాలు కురిసే సమయంలో (మిగతా 2లో...)

# కర్ణాటక నిర్మిస్తున్న అక్రమ ప్రాజెక్టులను అడ్డుకోవాలి



- తెలంగాణ ఆయకట్టు ప్రయోజనాలు కాపాడాలి
- మన నీటిని కర్ణాటకకు తాకట్టు పెడతారా?
- ఆ అధికారం మీకెవరిచ్చారు?
- సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ లేఖ

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : తుంగభద్ర జలాల్లో తెలంగాణకు ఉన్న చట్టబద్ధమైన హక్కులను పక్క రాష్ట్రాలకు తాకట్టు పెట్టే కుట్రలను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు. తుంగభద్ర నదిపై కర్ణాటక ప్రభుత్వం నిర్మిస్తున్న అక్రమ ప్రాజెక్టులను తక్షణమే అడ్డుకుని ఆర్డీఎస్, తుమ్మిళ్ల, భీమా ప్రాజెక్టుల ఆయకత్తు ప్రయోజనాలను కాపాడాలన్నారు. ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. సమైక్య పాలనలో తెలంగాణకు జరిగిన నీళ్ల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి రాష్ట్రాన్ని సాధించుకున్నామని.. ఆ తర్వాత కేసీఆర్ ప్రభుత్వం గోదావరి, కృష్ణా జలాలను బీడు భూములకు మళ్లించి పాలమూరు వంటి వలసల జిల్లాలను పచ్చని (మిగతా 2లో...)



# సాయికృష్ణను చంపేశారు!

- అతడిది కస్టోడియల్ డెత్..
- మృతదేహం మాయం చేశారు
- సీఐ నాగరాజు ఆధారాలను ధ్వంసం చేశారు
- విజయవాడ సాయికృష్ణ కేసులో రిమాండ్ రిపోర్ట్
- సిట్ నివేదికలో సంచలన విషయాలు

పీపుల్స్‌డైరీ-విజయవాడ : విజయవాడకు చెందిన గాదె సాయికృష్ణ కేసు మరో మలుపు తిరిగింది. ఈ కేసులో అరెస్టైన కృష్ణలంక సీఐ నాగరాజు రిమాండ్ రిపోర్ట్‌లో సిట్ సంచలన విషయాలను పేర్కొంది. సాయికృష్ణ మరణించారని గుర్తించామని.. అతడిది కస్టోడియల్ డెత్‌గా తేలిందని.. మృతదేహాన్ని మాయం చేసినట్లు రిపోర్టులో పేర్కొన్నారు. మే 5 నుంచి జూన్ 19 మధ్య కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగిందని.. సాయికృష్ణపై నాన్ బెయిలబుల్ వారెంట్ ఉన్నా కోర్టులో హాజరుపరచలేదన్నారు. సాయికృష్ణ తల్లి హెబియస్ కార్పస్ పిటిషన్ వేశారని.. ఆమె ఇచ్చిన ఫిర్యాదుతో విచారణ చేపట్టామని సిట్ రిపోర్టులో ప్రస్తావించింది. ఈ కేసులో 17 మంది సాక్షులను ప్రశ్నించామని.. సాయికృష్ణ మృతదేహాన్ని కృష్ణలంక (మిగతా 2లో...)

# 'సర్'పై నిర్లక్ష్యం వీడండి



- మారండి... లేకపోతే ఇన్‌చార్జిలను మార్చేస్తాం...
- కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ వార్నింగ్
- ఓటర్ల సవరణపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : తెలంగాణలో నేటినుంచి జరగనున్న ఓటర్ల ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ లీడర్లు లైట్ తీసుకోవడంపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఎస్ఐఆర్ అనేది కేవలం సాంకేతిక ప్రక్రియ కాదని.. అది రాజకీయ, సామాజిక అంశమని ఆయన స్పష్టం చేశారు. బుధవారం ఉదయం ఎస్ఐఆర్ ప్రక్రియపై నిర్వహించిన అత్యవసర వర్చువల్ సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ జాతీయ నాయకులు మీనాక్షి నటరాజన్, సచిన్ సావంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంఛార్జ్‌ల తీరుపై ముఖ్యమంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ.. పార్టీ కోసం కష్టపడి పనిచేయని నాయకులు ఎంతటి వారైనా సరే తమకు అవసరం లేదని కుండబద్దలు కొట్టారు.

సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల వారీగా కాంగ్రెస్ నేతల పనితీరుపై పైరయ్యారు. 'రాష్ట్రంలో ఎవరెవరు (మిగతా 2లో...)



# పకడ్బంధీ ప్రణాళికలు..

- 12 రాష్ట్రాల్లోని 315 జిల్లాలపై కేంద్రం స్పెషల్ ఫోకస్
- తీవ్ర వర్షాభావ జిల్లాలుగా వాటికి గుర్తింపు...
- కరువు బారినుంచి తప్పించుకునేందుకు చర్యలు
- భారత్‌పై ఎల్ నినో దెబ్బ మామూలుగా లేదుగా..

పీపుల్స్‌డైరీ–న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాల రాక ఆలస్యం కావడం, సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవుతోండటం ఆందోళనకు దారి తీస్తోంది. దీంతో రాబోయే ఖరీఫ్ సాగు కాలంలో రైతులకు ఎలాంటి నష్టాలు వాటిల్లకుండా ఉండేందుకు కేంద్రం తక్షణ చర్యలను ప్రారంభించింది. దేశంలో వ్యవసాయ రంగంపై వర్షాల తీవ్రతను అంచనా వేసింది. వర్షాభావ పరిస్థితుల ముప్పు ఎక్కువగా ఉన్న 12 రాష్ట్రాల్లో 315 జిల్లాలను కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ గుర్తించింది. వీటికోసం ప్రత్యేక ప్రణాళికలను రూపొందించింది.

వాతావరణ శాఖ అంచనాల ప్రకారం.. జూలై 2వ తేదీ నాటికీ దేశవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు మరింత బలపడే అవకాశం ఉంది. ఇప్పటివరకు దేశంలో సాధారణం కంటే దాదాపు 43 శాతం తక్కువ వర్షపాతం నమోదైందని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ప్రత్యేకించి.. వర్షాధార ప్రాంతాల్లో ఖరీఫ్ పంటల సాగుపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. ఎల్ నినో వల్లే ఈ దుర్భిక్ష పరిస్థితులు తలెత్తినట్టు కేంద్రం చెప్పకనే చెప్పింది.

కేంద్ర ప్రభుత్వం గుర్తించిన ఈ 12 తీవ్ర వర్షాభావ జిల్లాలలో ఏపీ, తెలంగాణ కూడా ఉన్నాయి. వీటితో పాటు మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, కర్ణాటక, బిహార్, జార్ఖండ్, ఒడిశాలు దాదాపుగా కరవు ఛాయలు ఏర్పడినట్టయింది. ఈ 312 జిల్లాలను అక్కడ అందుబాటులో ఉన్న సాగునీటి సౌకర్యాల ఆధారంగా ప్రభుత్వం మూడు నిర్దుష్ట కేటగిరీలుగా వర్గీకరించింది. 25 శాతం కంటే తక్కువ సాగునీటి వసతి ఉన్న 111 జిల్లాలను అత్యంత ప్రాధాన్యత విభాగంలో చేర్చింది. మిగిలిన జిల్లాలలో 25 నుండి 50 శాతం మధ్య సాగునీటి వసతి కలిగిన 76 జిల్లాలను మధ్యస్థ ప్రాధాన్యత కలిగిన ప్రాంతాలుగా వర్గీకరించారు. తలసరి సాగునీటి మౌలిక వసతులు మెరుగ్గా ఉండి, 50 శాతం కంటే ఎక్కువ నీటి వసతి ఉన్న మిగిలిన 128 జిల్లాలను తక్కువ ముప్పు ఉన్న విభాగంలో చేర్చారు. ఈ జిల్లాల్లో క్షేత్రస్థాయిలో పంటల పరిరక్షణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయడానికి జిల్లా స్థాయి యంత్రాంగాలకు ప్రత్యేక ఆదేశాలు జారీ అయ్యాయి.

### ప్రత్యామ్నాయ పంటలు, నీటి నిల్వలకు ప్రాధాన్యత

వర్షాభావ పరిస్థితులను తట్టుకుని పంటలను కాపాడుకునేందుకు కేంద్ర వ్యవసాయ పరిశోధనా సంస్థ, సెంట్రల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ డ్రైల్యాండ్ అగ్రికల్చర్ సంయుక్తంగా ప్రతి జిల్లాకు ప్రత్యేక వ్యవసాయ అత్యవసర ప్రణాళికలను రూపొందించాయి. వర్షాలు నిలిచిపోయే అవకాశం ఉన్న ప్రాంతాలలో సాగు ఖర్చులు భారం కాకుండా, తక్కువ నీటి అవసరం ఉండే, తక్కువ కాలంలో పండే ప్రత్యామ్నాయ పంటలను వేసేలా రైతులను ప్రోత్సహించాలని కేంద్రం కోరింది. పంటల వైవిధ్యీకరణ ద్వారా సాగు నష్టాలను చాలా వరకు తగ్గించాలని రాష్ట్రాలకు సూచించింది. రైతాంగానికి సాగునీటి కొరత రాకుండా ఉండేందుకు రాష్ట్రాలు తమ పరిధిలోని చెరువులు, కాల్వలు, జలాశయాలు, పొలాల్లోని చిన్న కుంటలు, చెక్ డ్యామ్‌ల మరమ్మతులను తక్షణమే పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. వాన నీటిని గరిష్టంగా నిల్వ చేసుకునేందుకు వీలుగా తాత్కాలిక కట్టలను నిర్మించాలని సూచించింది. తీవ్ర నీటి కొరత ఉన్న సున్నితమైన జిల్లాల్లో తాగునీటి అవసరాలకు మొదటి ప్రాధాన్యతనిచ్చింది.

# పేగు బంధం ప్రశ్నార్థకం..

(మొదటి పేజీ తరువాయి)



ఆ తల్లి కాటికి పంపించింది. కనీస మానవత్వం కూడా లేకుండా బయటికి విసిరేసింది. స్థానికంగా ఉన్న ఓ ఉమెన్స్ హాస్టల్‌లో ఉంటున్న ఓ యువతి తాజాగా ఆ హాస్టల్ వాష్‌రూమ్‌లో ప్రసవించింది. ఆ తర్వాత అక్కడే ఉన్న వెంటిలేటర్ నుంచి ఆ నవజాత శిశువును విసిరేయడంతో ప్రాణాలు కోల్పోయింది. ఇక హాస్టల్ బాత్రూంలో ప్రసవించిన ఆ యువతి ప్రస్తుతం తీవ్ర అస్వస్థతకు గురైంది. దీంతో అది గమనించి హాస్టల్ యాజమాన్యం ఆమెను నీలోఫర్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అదే సమయంలో ఈ విషయాన్ని స్థానిక పోలీసులకు హాస్టల్ సిబ్బంది అందించారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు.. ఆ పసికందు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని ఆస్పత్రికి తరలించారు. అయితే ఆ యువతి గర్భం దాల్చిన విషయం ఆ హాస్టల్ సిబ్బందికి కూడా తెలియకపోవడం ఇప్పుడు తీవ్ర చర్చకు దారి తీస్తోంది. ఇక జరిగిన విషయం మొత్తం ఆ యువతి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఆ యువతి తన బావ కారణంగానే గర్భం దాల్చి ఉండవచ్చని ఆమె కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలను పోలీసులు సేకరించే పనిలో పడ్డారు. ఆ యువతి కోలుకుని వివరాలు చెబితే.. ఏం జరిగింది అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.


# ఎస్‌ఐఆర్‌పై గందరగోళం

(మొదటి పేజీ తరువాయి)

వెరిఫికేషన్ ప్రక్రియపై సరైన సమాచారం లేకపోవడంతో వారు తమ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం పొంచి ఉందని సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో ప్రవాస తెలుగు వారి రాజకీయ, ప్రజాస్వామ్య హక్కులను కాపాడేందుకు రెండు రాష్ట్ర ప్రభుత్వాలు యుద్ధప్రాతిపదికన చొరవ చూపాలని అసోసియేషన్ ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు.

ఈ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియకు సంబంధించి ఏపీలో జులై 14వ తేదీ వరకు గడువు విధించగా.. తెలంగాణలో జులై 24వ తేదీ వరకు ఈ సవరణల ప్రక్రియ కొనసాగనుంది. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల నుంచి దాదాపు 8 నుంచి 10 లక్షల మంది ప్రజలు విదేశాల్లో నివసిస్తున్నారని అంచనా వేశారు. అసలు ఎస్ఐఆర్ అంటే ఏమిటి? ఎన్నారైలు కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలా? వివరాలు అప్‌డేట్ చేయాలా? లేదా అధికారుల నుంచి వచ్చే వెరిఫికేషన్ అభ్యర్థనలకు ఎలా స్పందించాలి? అనే విషయాలపై ఎన్నారైలకు కనీస అవగాహన లేదని తెలుస్తోంది. ఈ సమాచార లోపం వల్ల చాలా మంది దీనిని నిర్లక్ష్యం చేసే అవకాశం ఉందని.. ఇది వారి ఓటు హక్కుపై తీవ్ర ప్రభావం చూపుతుందని సమాచారం.

విదేశాల్లో ఉన్న తెలుగు వారిలో, ముఖ్యంగా గల్ఫ్ దేశాలలో నివసిస్తున్న వారిలో దాదాపు 70 శాతం మంది సాధారణ రోజువారీ కార్మికులేనని సమాచారం. వీరికి టెక్నాలజీపై పట్టు, ఇంటర్నెట్ సౌకర్యాలు చాలా పరిమితంగా ఉంటాయని, పైగా వీరికి రెండేళ్లకు ఒకసారి మాత్రమే స్వదేశానికి వచ్చేందుకు సెలవులు లభిస్తాయని పేర్కొంటున్నారు. కేవలం ఓటరు నమోదు సమస్యలను, వెరిఫికేషన్ ఐడెంటిటీని పరిష్కరించుకోవడం కోసం వారు అంతంత మాత్రమే ఉన్న జీతాలతో వేలాది రూపాయలు ఖర్చు పెట్టుకుని అత్యవసరంగా స్వస్థలాలకు ప్రయాణమై రావడం ఎంతమాత్రం సరైంది కాదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



ఈ సమస్యను అధిగమించడానికి సాటా సంస్థ ఆధ్వర్యంలో సౌదీ అరేబియాలోని తెలుగు సంఘాలు, సోషల్ మీడియా గ్రూపుల ద్వారా ప్రవాసీయులలో స్వచ్ఛందంగా అవగాహన ప్రచారాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. ఓటర్ల జాబితాలో పేర్లు అలాగే కొనసాగేందుకు ఏం చేయాలనే దానిపై ఎన్నారైలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. అయితే, కేవలం స్వచ్ఛంద సంస్థల ప్రచారం సరిపోదని ప్రభుత్వాలు అధికారికంగా ప్రత్యేక అధికారులను నియమించి గల్ఫ్, ఇతర విదేశీ తెలుగు కమ్యూనిటీలతో వర్చువల్ సెమినార్లు నిర్వహించాలని సాటా కోరింది. ఆన్‌లైన్ ద్వారానే సులభంగా ఓటరు ప్రక్రియను పూర్తి చేసేలా విధివిధానాలను సులభతరం చేయాలని ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసింది.

# తెలంగాణ వ్యాప్తంగా వర్షసూచన

(మొదటి పేజీ తరువాయి)



గంటకు 40 నుంచి 50కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని హెచ్చరించింది. మంగళవారం జగిత్యాల, రాజన్నసిరిసిల్ల, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసినట్టు పేర్కొన్నది. బుధవారం ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసాయి. మరోవైపు ఏపీలో రాగల మూడు గంటల్లో పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశముందని తెలుస్తోంది. ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. దీంతో, జిల్లా యంత్రాంగం అలర్ట్ గా ఉండాలని ప్రభుత్వం నిర్దేశించింది.

# కర్ణాటక నిర్మిస్తున్న అక్రమ ప్రాజెక్టులను అడ్డుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

పంటలతో కళకళలాడేలా చేసిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రయోజనాలను పక్క రాష్ట్రాల వద్ద తాకట్టు పెట్టే ప్రమాదకరమైన విధానాలను అవలంబిస్తోందని హరీశ్ రావు ధ్వజమెత్తారు. నదుల అనుసంధానం పేరుతో గోదావరి జలాలను తమ రాష్ట్రానికి మళ్లించే ప్రయత్నం చేస్తున్న ఆంధ్రప్రదేశ్‌కు పూర్తి సహకారం అందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి.. ఇప్పుడు తుంగభద్రపై కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అక్రమ ప్రాజెక్టుల విషయంలో కూడా అదే ద్రోహానికి పాల్పడుతున్నారన్నారు. తాను పాలమూరు బిడ్డనని చెప్పుకునే సీఎం.. అదే పాలమూరు రైతాంగం భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టడం ఎంత వరకు సమంజసమని ఆయన నిలదీశారు. సీడబ్ల్యూసీ, కేఆర్ఎంబీ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ అనుమతులు లేకుండానే కర్ణాటక తుంగభద్రపై ఇష్టారాజ్యంగా ప్రాజెక్టులు నిర్మిస్తుంటే మీ ప్రభుత్వం ఎందుకు అడ్డుకోవడం లేదని నిలదీశారు.

ఏడాది కాలంగా కర్ణాటక అక్రమ నిర్మాణాలపై అభ్యంతరం చెప్పలేదంటే పరోక్షంగా వాటికి ప్రభుత్వం అనుమతించినట్లేనని.. అసలు తెలంగాణ నీటిని కర్ణాటకకు తాకట్టు పెట్టే అధికారం రేవంత్ రెడ్డికి ఎవరిచ్చారని ప్రశ్నించారు. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ ఎగువన కర్ణాటక చేపడుతున్న కురిడి ఎత్తిపోతల పథకం, ఇతర బ్యారేజీలు పూర్తయితే ఆర్డీఎస్‌కు రావాల్సిన ప్రవాహాలు తీవ్రంగా తగ్గిపోతాయన్న విషయం తెలిసి కూడా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఈ అక్రమ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ కనీసం ఒక్క లేఖ కూడా ఎందుకు రాయలేదని నిలదీశారు.

# నాపాక ఆలయానికి కొత్త శోభ

- ‘పీపుల్స్‌డైరీ’ కథనానికి స్పందన
- “చారిత్రక ఆలయంపై అంతులేని నిర్లక్ష్యం” అంటూ ఇటీవల ప్రచురితమైన వార్త కథనం
- రూ. 1 కోటితో కళ్యాణ మండప నిర్మాణానికి సన్నాహాలు
- ఆలయ నిర్మాణ పనులను పరిశీలించిన పాలకవర్గం
- ఎమ్మెల్యేకు... పీపుల్స్ డైరీకి భక్తుల కృతజ్ఞతలు


చారిత్రక ఆలయం పై అంతులేని నిర్లక్ష్యం

**చిట్యాల, జూన్ 24 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని నైన్‌పాక గ్రామంలో గల పురాతన శ్రీశ్రీశ్రీ నాపాక సర్వతోభద్ర ఆలయం గురించి ఈనెల 17న పీపుల్స్ డైరీ తెలుగు దినపత్రికలో “చారిత్రక ఆలయం పై అంతులేని నిర్లక్ష్యం” అనే వార్త కథనం ప్రచురితం అయ్యింది. దీనికి స్పందించిన గ్రామ సర్పంచ్ పాలకవర్గం నాపాక ఆలయంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థాన అభివృద్ధి పనులను సర్పంచ్ నక్క భాస్కర్ యాదవ్ ఉపసర్పంచ్ గడ్డి రాములు ఆధ్వర్యంలో బుధవారం పరిశీలించారు. కాకతీయుల కాలంలో నిర్మితమైన ఈ చారిత్రక ఆలయం దక్షిణ భారతదేశంలో ప్రత్యేక గుర్తింపు పొందిన క్షేత్రంగా పేరుగాంచింది. ఆలయానికి అనుబంధంగా నిర్మిస్తున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ మండపం పనుల పురోగతిని వారు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఆలయ అభివృద్ధి కోసం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో రూ.1 కోటి నిధులు మంజూరై పనులు చేపట్టినట్లు సర్పంచ్ భాస్కర్ యాదవ్ తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కళ్యాణ మండపంతో పాటు తాగునీటి అవసరాల కోసం బోర్‌వెల్‌ల ఏర్పాట్లు కూడా చేపట్టినట్లు వివరించారు.

నాపాక దేవస్థానం అభివృద్ధితో ఆధ్యాత్మిక పర్యాటకానికి మరింత ఊతం లభిస్తుందని భక్తులకు అన్ని వసతులు కల్పించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా భక్తులు ప్రజలు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు సర్పంచ్ భాస్కర్ కు పీపుల్స్ డైరీ కి కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఉయ్యాల రఘు ఎండీ సందాన్, యువ నాయకుడు గొర్రె అనిల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.







# ఆత్మకూరు గడి వద్ద సినిమా చిత్రీకరణ

## క్లాప్ కొట్టి ప్రారంభించిన సీఐ సంతోష్

**పీపుల్స్‌డైరీ–ఆత్మకూరు :** షైన్ స్టూడియో బ్యానర్ పై రూపొందుతున్న “ప్రొడక్షన్ నెం. 2 సినిమా చిత్రీకరణను బుధవారం హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రం లో గల పురాతన కట్టడమైన గడి వద్ద చేపట్టారు. ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిథులుగా ఆత్మకూరు సి. ఐ ఆర్. సంతోష్ హాజరై క్లాప్ కొట్టి సినిమా షూటింగ్ ను ప్రారంభించారు. సినిమా దర్శకుడు నేరెళ్ల దేవేందర్ ఆధ్వర్యంలో గత కొద్దిరోజులుగా సదురు సినిమా చిత్రీకరణ నిమిత్తం ములుగు జిల్లా లోని వెంకటాపూర్ మండలం తోపాటు హన్మకొండ జిల్లా లోని ఆత్మకూరు మండలం లోని పలు ప్రాంతాల్లో లొకేషన్ల ను గుర్తించి ఆయా ఆయా ప్రాంతాల్లో సినిమా ను తీసేందుకు ఏర్పాట్లు చేశారు. అందులో భాగంగానే ఆత్మకూరు లోని పురాతన కట్టడమైన గడి (భవనం ) లో పటేల్ క్యారెక్టర్ చేస్తున్న దామోదర్ గౌడ్‌పై సినిమా సన్నివేశాలను తీసే పక్రియలో భాగంగా సి.ఐ సంతోష్ ముఖ్య అతిథులుగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా సి.ఐ సంతోష్ మాట్లాడారు. ఆత్మకూర్ గడి వద్ద సినిమా షూటింగ్ చేయటం సంతోషంగా ఉందని అన్నారు. షైన్ స్టూడియో ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ కి ఎలాంటి ఇబ్బంది కలగకుండా యూనిట్ సభ్యులు ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గడి ఓనర్ ప్రవీణ్ రెడ్డి, సినిమా ప్రొడ్యూసర్ వేణు యాదవ్, హీరో,హీరోయిన్ లతో పాటు మూవీ డైరెక్టర్ నేరెళ్ల దేవేందర్, కో డైరెక్టర్ ఆర్య అరవింద్, లిరిక్స్ రైటర్ రాజ్ కుమార్, మూవీ ఎడిటర్ యూనిక్, డిఓపి తరుణ్, అసిస్టెంట్ డైరెక్టర్ లోకేష్, ప్రొడక్షన్ మేనేజర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గౌతమ్, యూనిట్ సభ్యులు సిద్దు, రఘు, రాహుల్, రఘుపతి, శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.



# ‘సర్’పై నిర్లక్ష్యం వీడండి

(మొదటి పేజీ తరువాయి)

ఏం చేస్తున్నారో.. ఏయే నియోజకవర్గాల్లో ఎస్ఐఆర్ అవగాహన సదస్సులు ఎలా జరుగుతున్నాయో జిల్లాల వారీగా పక్కా సమాచారంతో కూడిన రిపోర్టు నా టేబుల్ మీద ఉంది. మేం పర్యవేక్షించడం లేదని ఎవరైనా అనుకుంటే పొరపాటే, ప్రతి ఒక్కరి యాక్టివిటీని మేం నోట్ చేసుకుంటున్నాం’ అని హెచ్చరించారు. ఆదిలాబాద్ జిల్లాలో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ 4 అవగాహన సమావేశాలు నిర్వహిస్తే, అధికారంలో ఉన్న కాంగ్రెస్ కేవలం 3 మీటింగులకే పరిమితమైందని ఆక్షేపించారు. కొత్తగూడెంలో బలహీనంగా ఉన్న బీజేపీ సైతం 8 సమావేశాలు పెట్టిందని గుర్తుచేశారు. ప్రజాస్వామ్యంలో ఓట్లను తొలగించే కుట్రలు చేసే పార్టీలే రాష్ట్రవ్యాప్తంగా ఏకంగా 160 సమావేశాలు పెట్టుకుని ముందుంటే.. అధికారంలో ఉండి కూడా కాంగ్రెస్ నేతలు వెనుకబడి ఉండటంపై ఆయన తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా మేల్కొని కాంగ్రెస్ తరఫున క్షేత్రస్థాయిలో మరిన్ని అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు.

ఎస్ఐఆర్ సవరణల విషయంలో నియోజకవర్గ ఇంఛార్జి మంత్రులు, ఎమ్మెల్యేలు మరింత బాధ్యతాయుతంగా, జవాబుదారీతనంతో వ్యవహరించాలని పార్టీ హైకమాండ్ తరఫున రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# సాయికృష్ణను చంపేశారు...

(మొదటి పేజీ తరువాయి)

పోలీస్ స్టేషన్‌లో చూసినట్లు ఎస్సై కూడా వాంగ్మూలం ఇచ్చారని సిట్ తెలిపింది.

సాయికృష్ణ మరణించాడని తెలిసినా కృష్ణలంక పోలీస్ సిబ్బంది ఆ సమాచారాన్ని మెజిస్ట్రేట్‌కు చేరవేయలేదని సిట్ పేర్కొంది. సాయికృష్ణ తల్లి పోలీస్ స్టేషన్‌కు వెళితే సీఐ నాగరాజు దూషించారని.. సాక్ష్యాలు నాశనం కావడానికి ఆయన కారణమన్నారు. హైకోర్టు ముందు నిజాలు దాచారని.. కోర్టును తప్పుదోవ పట్టించారని సిట్ తెలిపింది. సైంటఫిక్ ఎవిడెన్స్ చెరిపేయడం ద్వారా సాయికృష్ణ మరణించినట్లు గుర్తించామన్నారు. ఈ కేసుకు సంబంధించిన ఆధారాలను పూర్తిగా ధ్వంసం చేశారని.. ఈ కేసులో నిందితుడిగా ఉన్న సీఐ నాగరాజును ప్రశ్నించాల్సి ఉందన్నారు. సాయికృష్ణ ఘటన తర్వాత కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో సీసీ ఫుటేజ్ డేటా డీవీఆర్‌లో లేకుండా చేశారని రిమాండ్ రిపోర్టులో సిట్ ప్రస్తావించింది. ఈ కేసుకు సంబంధించి కీలకంగా మారిన డీవీఆర్‌లను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపామని సిట్ తెలిపింది. ఇది సాధారణ మిస్సింగ్ కేసు కాదని.. ఈ కేసులో తీవ్రమైన అంశాలున్నాయని అభిప్రాయపడ్డారు.

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే అందరి బాధ్యత

**జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్...**

**భూపాలపల్లి జూన్ 24 పీపుల్స్ డైరీ :** భూపాలపల్లి జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగం అక్రమ రవాణాపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు 2కే రన్ నిర్వహించరు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, జెండా ఊపి 2ఎ రన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు "డ్రగ్స్‌కు నో చెప్పండి -- ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దాం" అనే సందేశాన్ని యువతకు అందించారు. ర్యాలీలో పాల్గొన్న అధికారులు, విద్యార్థులు, యువత మరియు ప్రజలు మాదక ద్రవ్యాల నిర్మూలనకు సంబంధించిన నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే



అనర్థాలు, యువతపై వాటి దుష్ప్రభావాలు, కుటుంబాలు మరియు సమాజంపై పడే ప్రభావం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉ ండి తమ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సూచించారు. డ్రగ్స్ రహిత భూపాలపల్లి జిల్లా నిర్మాణానికి ప్రజలందరూ సహకరించాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికా రులు, పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటు హక్కు మనందరి జన్మ హక్కు- సర్ లో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..**

**భూపాలపల్లి జూన్ 24 పీపుల్స్ డైరీ :** ఓటరు జాబితా రూపకల్పనలో అర్హులైన ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు బుధవారం ఇల్లందు క్లబ్ హౌస్ నుండి కలెక్టరేట్ వరకు 2కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ, ఎస్పి సంకీర్త్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు వజ్రాయుధమని తెలిపారు. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలు నిర్వహణకు ఓటరు జాబితా సమగ్రంగా , పారదర్శకంగా రూపొందించేందుకు భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్-2026)లో అర్హులైన ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరు జాబితా ఖచ్చితత్వంపై ఎన్నికలు నిర్వహణ ఆధారపడి ఉంటుందని తెలిపారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని అర్హులైన ప్రతి ఓటరు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే ఇప్పటికే నమోదు చేసుకున్న ప్రజలు https:// voters.eci.gov.in లో తమ పేర్లు ను తనిఖీ చేసుకో వాలని, అవసరమైతే సవరణలు, మార్పులు, చేర్పులు చేయడానికి అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 25 నుంచి జూలై 24 వరకు బూత్ లెవల్ ఇంటింటికి వస్తారని ప్రజలు ఎన్యూమరేషన్ ఫారాలు నింపి ఇవ్వాలని అన్నారు. పారదర్శకమైన, సమగ్రమైన, తప్పులులేని ఓటరు జాబితా రూపకల్పనలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని ఆయన స్పష్టం చేశారు. మరణించిన వ్యక్తుల వివరాలు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన వారి వివరాలు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన డూప్లికేట్ ఓట్లను గుర్తించి తొలగించేందుకు (సర్) కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ ప్రక్రియకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని సూచించారు. మృతి చెందిన వ్యక్తుల పేర్లు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన డూప్లికేట్ ఓట్లను గుర్తించి తొలగించడం ద్వారా మరింత ఖచ్చితమైన ఓటరు జాబితాను రూపకల్పన చేసేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు అర్హత కలిగిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడమే ముఖ్యలక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా ఓటరు జాబితా నుంచి




తొలగిపోకుండా అలాగే అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఓటర్ల నమోదు, సవరణలు, అభ్యంతరాలు, క్లెయిమ్స్‌కు సంబంధించిన వివరాలకు సంబంధించి బూత్ లెవెల్ అధికారులను సంప్రదించి తెలుసుకోవాలని అన్నారు. అర్హులకు ఓటు హక్కు కల్పించడం ఎంత ముఖ్యమో అనర్హులను ఓజరు జాబితా నుండి తొలగించడం కూడా అంతే ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఏఎస్పీ నరేష్ కుమార్, డీఆర్వో వసంత కుమారి, ఆర్డీఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, క్రీడల శాఖ అధికారి చిర్రా రఘు, ఎన్నికల విభాగం డిటి అబ్బాస్, కౌన్సిలర్ అప్పం కిషన్, అన్ని శాఖల జిల్లా అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

- **ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ప్రత్యేక అధికారి ఎన్ శ్రీధర్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..**


**భూపాలపల్లి జూన్ 24 పీపుల్స్ డైరీ :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ప్రత్యేక అధికారి ఎన్ శ్రీధర్ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో మార్చి 6 నుండి జూన్ 12వ తేదీ వరకు జరిగిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్, మున్సిపల్, పంచాయతీరాజ్, వైద్య, విద్యుత్, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ, గృహ నిర్మాణ, మహిళా శిశు సంక్షేమ శాఖ, వ్యవసాయ, పశు సంవర్ధక, విద్యా, ఇంటర్మీడియట్, యువజన సర్వీసులు క్రీడలు, అటవీ శాఖ ద్వారా చేపట్టిన కార్యకలాపాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వివరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి మండల జిల్లా స్థాయి వరకు నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు బాగా చేశారని అభినందించారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగాలని సూచించారు. ప్రజాపాలన గ్రామసభల్లో 6391 దరఖాస్తులు రాగా 716 పరిష్కారం అయ్యాయని 5674 దరకాస్తులు పరిష్కరించాల్సి ఉన్నట్లు తెలిపారు. వచ్చిన దరఖాస్తులలో పింఛన్ల, రెండు పడక గదుల ఇండ్లు, విద్యుత్తు, సైడ్ డ్రైన్లు, సిసి రోడ్లు, మంచినీరు, గ్రామ పంచాయతి భవనాలు నిర్మాణాలకు ఎక్కువ దరఖాస్తులు వచ్చాయని వాటిలో ప్రాధాన్యతను ప్రామాణికంగా తీసుకుని పరిష్కరించాలని, తదుపరి మిగిలిన దరఖాస్తులు పరిష్కారానికి కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయాలని తెలిపారు. దరఖాస్తుల పరిష్కార స్వభావాన్ని ప్రజలకు తెలియచేయాలని స్పష్టం చేశారు. సమస్య తెలిసిన తరువాత పరిష్కారానికి చర్యలు తీసుకోకపోతే పునరావృతం అవుతుంటాయని అందువల్ల పకడ్బందీగా కార్యాచరణ తయారు చేయాలని సూచించారు. గ్రామ



పంచాయతి లు, మున్సిపాలిటీలు గత 5 సంవత్సరాలలో ఎంత ఆదాయం వచ్చింది, ఇపుడు ఎంత ఆదాయం వస్తున్నది పరిశీలించి ఆదాయం పెంచి అభివృద్ధి జరిగేలా కార్యాచరణ తయారు చేయాలని సూచించారు. ప్రతి ఇంటి నుండి పక్కాగా వ్యర్థాలు సేకరణ జరగాలని సూచించారు. అన్ని శాఖల సిబ్బంది గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు విధులకు సకాలంలో హాజరయ్యేలా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ముఖ గుర్తింపు ద్వారా హాజరు నమోదు యాప్ త్వరలో అందుబాటులోకి రానున్నదని పేర్కొన్నారు. సంక్షేమ శాఖల విద్యార్థులకు ప్రభుత్వం డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచిందని మెనూ పాటిస్తూ ఆహారం, విద్యా బోధనలో నాణ్యత ఉండేలా చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలని సూచించారు. విద్యార్థులను మంచి సిటిజన్ తయారు చేయాల్సిన బాధ్యత విద్యాశాఖ అధికారులపై ఉందని, ప్రభుత్వం విద్యా ప్రమాణాలు పెంపుకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధనకు బెస్ట్ ప్రాక్టీసెస్ అవలంభించి ఉత్తమ ఫలితాలు సాధించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నదని సోలార్ విద్యుత్, బస్సులు, బ్యాంక్ లింకేజీ రుణాలు ఇస్తున్నదని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాదించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యుత్తు సౌకర్యం కల్పనకు అవకాశం లేని గ్రామాల్లో సోలార్ ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పించాలని తెలిపారు. గ్రామ పంచాయతి భవనాలు, అంగన్ వాడి కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలతో ఇతర ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ భవనాల్లో ఉండాలని లేని వాటిని రానున్న మూడు సంవత్సరాలలో భవనాలు నిర్మాణం పూర్తి చేయాలని తెలిపారు. వానాకాలంలో వ్యాధులు ప్రబల కుండా చర్యలు తీసు కోవాలని తెలిపారు. పచ్చదనం పెంచేందుకు మున్సిపాలిటీ, అన్ని గ్రామ పంచాయతీలలో మొక్కలు నాటాలని తెలిపారు. పారిశుధ్యం, వీధి దీపాలు, రహదారులు నిర్వహణ, మొక్కలు పెంపకం, వ్యర్థాలు నిర్వహణ పకడ్బందీగా జరగాలని స్పష్టం చేశారు. శాఖల వారిగా చేపట్టిన ఉత్తమ విధానాలపై డాక్యుమెంటేషన్ తయారు చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ సమస్యలు. పరిష్కారానికి టై బాండ్ యాక్షన్ ప్లాన్ తయారు చేయనున్నట్లు తెలిపారు. 99 రోజుల కార్యక్రమాన్ని గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రజలు, ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో దిగ్విజయంగా నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి శాఖ ద్వారా చేపట్టిన పనులు పూర్తిచేసేలా కార్యాచరణ తయారు చేయనున్నట్లు తెలిపారు. ఎస్పి సంకీర్త్ మాట్లాడుతూ రహదారి ప్రమాదాలపై అరైవ్ అలైవ్ కార్యక్రమాలు నిర్వహించి నట్లు తెలిపారు. సీపీఆర్, గుడ్ సమారిటన్, గోల్డెన్ అవర్ పై పెద్ద ఎత్తున అవగహన కల్పించినట్లు తెలిపారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు జరిగిన గ్రామసభల్లో డ్రగ్స్, మహిళలు, చిన్నారుల రక్షణ, కమ్యూనిటి పోలీసింగ్, రహదారి భద్రత, నో హెల్మెట్ నో ఎంట్రీ, దాతల సహాయంతో ఉచితంగా హెల్మెట్స్ పంపిణీ చేపట్టినట్లు వివరించారు. వాహనాల వేగాన్ని నియంత్రణ చేసేందుకు స్పీడ్ గన్స్ ఏర్పాటుకు నిధులు అవసరం ఉ ందని తెలుపగా సీఎస్ఆర్ ద్వారా ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని ప్రత్యేక అధికారి సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సేవ దృక్పథంతో ప్రతి ఒక్కరు పని చేయాలి-జమలాపురం మోహన్ రావు

**రేగొండ జూన్ 24 పీపుల్స్ డైరీ :** మానవ సేవే మాధవసేవ అని ప్రతి ఒక్కరు సేవా దృక్పథంతో పనిచేయాలని గ్రామ సర్పంచ్ జములపురం మోహన్ రావు అన్నారు, బుధవారం రోజున రంగయ్యపల్లి గ్రామంలో ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల సంఘం క్షేత్ర సిబ్బంది లంసాని రమాదేవి నిర్వహించినటువంటి మెగా హెల్త్ క్యాంప్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ మోహన్ రావు, పాల్గొని మాట్లాడురు .... ప్రతి ఒక్కరు సేవాదృక్పథంతో ముందు ఉండాలని అనుక్షణం ఆ భగవంతుడు ఆశీస్సులు సేవ రూపంలో అందుతాయని గ్రామంలో మెగా హెల్త్ క్యాంప్ కి . సహకరించిన ఆజర హాస్పిటల్ యాజమాన్యానికి మరియు లయన్స్ క్లబ్ యాజమాన్యాన్ని అభినందిస్తూ వారి సేవా దృక్పథాన్ని కొనియాడారు . గ్రామంలో అనేకమంది అనారోగ్య సమస్యలతో సతమతం అవుతున్న సందర్భంలో ఈ ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారూల సంఘం గ్రామంలో ఈ హెల్త్ క్యాంప్ నిర్వహించి సేవ దృక్పథాన్ని కృతజ్ఞతలు తెలిపారు.. ఇలాంటి కార్యక్రమాలు గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు సద్వినియోగపర్చుకొని ఆరోగ్య సమస్యలకు వైద్య నిపుణుల చేత సలహాలు సూచనలు పాటించాలని వారు అందించే మెడిసిన్స్ తూచా తప్పకుండా ఆచరించాలని అన్నారు. ప్రజ్వల్ గ్రామ క్షేత్ర సిబ్బంది రమాదేవి మాట్లాడుతూ... మెగా హెల్త్ క్యాంపులో వివిధ రకాలైనటువంటి ఆరోగ్య సమస్యలకు పురుషులు 98 మంది స్త్రీలు 84 మంది వైద్య సలహాలు తీసుకోవడంతో



పాటు ఆరోగ్య సమస్యలకు అనుగుణంగా అవసరమాగు మందులను స్వీకరించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆజర హాస్పిటల్ యాజమాన్యం మరియు లయన్స్ క్లబ్ కంటి పరీక్ష పరీక్ష నిర్వాహకులు వెంకటనారాయణ ప్రజ్వల్ క్షేత్ర సిబ్బంది పాష ,అఖిల్ రచన మాజీ ఎంపీపీ పున్నం లక్ష్మి - రవి గ్రామస్తులు పాల్గొన్నారు...

# డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

**నాగారం హైస్కూల్‌లో విద్యార్థులకు అవగాహన సదస్సు**



**హసన్‌పర్తి, జూన్ 24 (పీపుల్స్ డైరీ) :** మాదకద్రవ్యాల వినియోగంతో యువత భవిష్యత్తు అంధకారమవుతుందని హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ ఎ. మహేందర్ అన్నారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోలీస్ శాఖ చేపడుతున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా బుధవారం నాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇన్‌స్పెక్టర్ ఎ. మహేందర్, ఎస్సై గోవర్ధన్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. విద్యార్థి దశలో చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ లక్ష్య సాధనపై దృష్టి పెట్టాలని సూచించారు. డ్రగ్స్ సరఫరా లేదా వినియోగంపై సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని, టోల్ ఫ్రీ నెంబర్ 1908, వాట్సాప్ నెంబర్ 8712685015 ద్వారా సమాచారం ఇవ్వవచ్చని తెలిపారు. సమాచారదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులతో 'సే నో టు డ్రగ్స్.. సే ఎస్ టు లైఫ్' అంటూ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

**విగ్రహ ప్రతిష్టకు హాజరైన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్**



**కమలాపూర్ జూన్ 24( పీపుల్స్ డైరీ) :** కమలాపూర్ మండలం కేంద్రంలోని కొత్తపల్లి గ్రామంలో జరిగిన శ్రీ భక్త ఆంజనేయస్వామి ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ ఝాన్సీ రవీందర్, భీంపల్లి గ్రామ సర్పంచ్ వాసాల శ్రీనివాస్, కమలాపూర్ మండల గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రజక సంక్షేమం కోసం చేస్తున్న సేవలు అభినందనీయం

**జమ్మికుంట జూన్ 24 పీపుల్స్ డైరీ :** తెలంగాణ రాష్ట్ర రజక (వాషర్‌మెన్) కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ డా. దాసరిరాజు అజయ్ కుమార్ ని కరీంనగర్ జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ పర్లపెల్లి నాగరాజు హైదరాబాద్ లో మర్యా దపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా పర్లపెల్లి నాగరాజు మాట్లాడుతూ, ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తగా ప్రారంభం అయి రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలో పని చేసిన వారి పని తీరును గుర్తించి రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి అజయ్ ని తెలంగాణ రాష్ట్ర రజక (వాషర్మెన్) కో-ఆపరేటివ్ కార్పొరేషన్




చైర్మన్ గా నియమించడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. వారు రజక సంక్షేమం మరియు వారి అభివృద్ధి కోసం చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రజక వర్గాల సంక్షేమానికి ఆయన మరింత కృషి చేసి ఉ న్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

# విద్యుదాఘాతంతో యువకుడికి గాయాలు



**రేగొండ జూన్ 24 పీపుల్స్ డైరీ :** రేగొండ : రేగొండ మండలం పోచంపల్లి గ్రామానికి చెందిన యువకుడికి ప్రమాదవషత్తు గాయలు కాగా బుధవారం 108 ద్వారా హాస్పిటల్ తరలించిన ఘటన చోటుచేసుకుంది.. 108 అందించిన వివరాల ప్రకారం రేగొండ మండలం పోచంపల్లి గ్రామానికి చెందిన బిక్షపతి అనే య-ువకుడు తన వ్యవసాయ భూమి వద్దా పశువులను మేపుతుండగా మంగళవారం సాయంత్రం కురిసిన గాలి వాన భీభత్సనికి విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. విద్యుత్ వైర్లు పడి ఉండడం గమనించకపోవడం వల్ల పశువులు అటు వైపు వెళుతున్నది చూసి పశువులను పక్కకు తోలే క్రమంలో విద్యుత్ వైర్లు బిక్షపతి కాళ్లకు తగలడం వల్ల విద్యుత్ షాక్ కు గురై తీవ్రంగా గాయాలయ్యాయి. గమనించిన గ్రామస్తులు 108 కి సమాచారం అందించగా వెంటనే స్పందించిన 108 సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని గాయలైన బిక్షపతి నీ 108 లో ప్రథమ చికత్స అందిస్తూ పరకాల ప్రభుత్వ హాస్పిటల్ తరలించారు. తన పరిస్థితి విషమంగా ఉండడం వలన వరంగల్ ఎంజేమ్ హాస్పిటల్ కి 108 ద్వారా తరలించారు.. భిక్షపతినీ వరంగల్ హాస్పిటల్ తరలించిన 108 సిబ్బంది శ్వేతా, రషీద్ లను వారి కుటుంబ సభ్యులు గ్రామస్తులు అభినందనలు తెలిపారు..

# గౌడవెల్లి కేంద్రంగా ప్రత్యేక డివిజన్ ఏర్పాటు చేయాలి



**మేడ్చల్, జూన్ 24(పీపుల్స్ డైరీ) :** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వార్డుల పునర్విభజన ప్రక్రియలో భాగంగా మేడ్చల్ సర్కిల్ పరిధిలోని గౌడవెల్లి కేంద్రంగా ప్రత్యేక డివిజన్ ఏర్పాటు చేయాలని గౌడవెల్లి మాజీ సర్పంచ్ జగన్ రెడ్డి, మాజీ ఎంపీపీ పద్మజగన్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం విలేఖరులతో మాట్లాడుతూ, చారిత్రక ప్రాధాన్యం కలిగిన గౌడవెల్లిని గుండ్లపోచంపల్లి డివిజన్‌లో విలీనం చేయడం వల్ల గ్రామం తన ప్రత్యేక గుర్తింపు, ఉనికిని కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వార్డుల పునర్విభజనలో గౌడవెల్లి కేంద్రంగా కొత్త డివిజన్ ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక ప్రజలకు మెరుగైన పరిపాలన, అభివృద్ధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. గౌడవెల్లి, సుతారిగూడ, కండ్లకోయ, జ్ఞానాపూర్, బాసిరేగడి, రాయిలాపూర్ గ్రామాలను కలిపి ఒక డివిజన్‌గా ఏర్పాటు చేయాలని వారు సూచించారు. ఇలా చేస్తే పాత గౌడవెల్లి పంచాయతీ పరిధిలోని ప్రజలకు పరిపాలనా పరంగా సౌలభ్యం కలుగుతుందని తెలిపారు. దివంగత ఎమ్మెల్సీ వెంకట్ రామ్ రెడ్డి, మాజీ మంత్రి ఉమాదేవి వంటి ప్రముఖ నాయకులను అందించిన గ్రామం గౌడవెల్లి అని గుర్తు చేశారు. రాజకీయంగా, సామాజికంగా విశిష్ట చరిత్ర కలిగిన ఈ గ్రామం పేరు కనుమరుగుకాకుండా ఉండాలంటే గౌడవెల్లి పేరుతోనే డివిజన్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులు, సహకార సంఘాల చైర్మన్లు, ఎంపీపీలు, ఎమ్మెల్యే అభ్యర్థులను అందించిన గౌడవెల్లి ప్రాంతానికి తగిన గుర్తింపు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గౌడవెల్లి చరిత్రకు పునర్వైభవం తీసుకురావాలంటే కొత్త డివిజన్‌కు గౌడవెల్లి పేరు పెట్టి ఏర్పాటు చేయడం అవసరమని వారు స్పష్టం చేశారు.

# రవీంద్రభారతిలో చిగురుమామిడి కళాకారుల ప్రదర్శన




**చిగురుమామిడి,జూన్24 (పీపుల్స్ డైరీ):** తెలంగాణ కళాకారుల అడ్డ అయినా రవీంద్రభారతిలో 99 రోజుల ప్రజా పాలన ప్రణాళిక కార్యక్రమంలో చిగురుమామిడి హుస్నాబాద్ మండలాలకు చెందిన కళాకారులు శ్రీ వీరబ్రహ్మం నాటక ప్రదర్శన చేసి వచ్చిన ప్రేక్షకులను అధికారులను భక్తి పరవశ్యంలో ముంచారు వీర బ్రహ్మంగారు కడప నవాబుల మధ్య జరిగే సన్నివేశాన్ని కళ్ళకు కట్టినట్టు వేశభూషణాలతో చాలా చక్కగా ప్రదర్శించారు వారి ప్రదర్శనను భాషా సంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి ఏఈఓ విజయ్ కుమార్ గార్లు చాలా ప్రశంసించారు వారికి సన్మానం చేసి పాల్గొన్న కళాకారులందరికీ ప్రశంస పత్రాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో నిరుద్యోగ కళాకారుల సంఘం అధ్యక్షులు అనువోజు వెంకటేశం చిగురుమామిడి కళాకారుల మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ ,పున్న రమేష్, కుతాడి కొమరయ్య, నిలిగొండ కిషన్,చందబోయిన పరశురాములు,పోలోజు కుమార్ స్వామి, పిన్నింటి దాసు,మాచర్ల శ్రీను, శ్రీరామోజు రాములు,విధి మౌళి,నిలిగొండ సదానందం, పోలోజు రమేష్,సుంచు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు అందజేస్తాం -సాయిపేట శ్రీనివాస్

**మేడ్చల్ జూన్ 24(పీపుల్స్ డైరీ):-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కనుక పథకం కింద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం గుండ్లపోచంపల్లి 299వ డివిజన్ పరిధిలోని డ్వాక్రా భవన్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుండ్లపోచంపల్లి 299వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్ అధ్యక్షత వహించి, అర్హులైన మహిళలకు ఇందిరమ్మ చీరలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, ప్రతి అర్హ మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 299వ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కుండ భానుచందర్, కావాలి భాస్కర్, ఉదయ్ గౌడ్, సంపత్ గౌడ్, సాయిపేట మల్లేష్, షబ్బీర్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# కేశవపట్నం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన అడిషనల్ డీసీపీ



**శంకరపట్నం జూన్ : 24 పీపుల్స్ డైరీ:** మండలంలోని కేశవపట్నం పోలీస్ స్టేషన్ ను బుధవారం రోజున అడిషనల్ డీసీపీ (అడ్మిన్) వెంకటరమణ సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ రికార్డులు, ఫైళ్లను పరిశీలించి, తగు సూచనలు చేశారు. సీసీటీఎన్ఎస్ వ్యవస్థ పనితీరును సమీక్షించి, అవసరమైన మార్గదర్శకాలను అందించారు. పోలీస్ స్టేషన్ సిబ్బందితో సమావేశమై, విధి నిర్వహణలో ప్రజలతో మరింత స్నేహపూర్వకంగా, సమర్థవంతంగ వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్శన లో హుజురాబాద్ ఏసీపీ మాధవి, రూరల్ సీఐ శ్రీనివాస్,ఎస్ఐ శేఖర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి

- **తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్.**



**భీమదేవరపల్లి, జూన్ 24 (పీపుల్స్ డైరీ):** తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల దోపిడీని అరికట్టడానికి ప్రభుత్వం తక్షణమే ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ డిమాండ్ చేశారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,విద్యా వ్యవస్థను వ్యాపారంగా మార్చి సామాన్య, మధ్యతరగతి ప్రజల రక్తాన్ని తాగుతున్న ప్రైవేట్ యాజమాన్యాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థల్లో నిరుపేద విద్యార్థులకు 25 శాతం ఉచిత విద్యను అందించాలనే విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. విద్యా రికార్డులు, వ్యాన్ ఫీజులు ప్రతి సంవత్సరం విచ్చలవిడిగా పెంచుతున్నారన్నారు. మార్కెట్ ధరల కంటే రెట్టింపు ధరలకు పాఠ్యపుస్తకాలు, బెల్టులు, స్పోర్ట్స్ డ్రెస్సులను పాఠశాలల్లోనే అమ్ముతూ తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నారన్నారు. కనీస పర్మిషన్లు, ప్లే గ్రౌండ్‌లు లేని పాఠశాలలు కూడా యథేచ్ఛగా నడుస్తున్నాయి. క్లాస్ రూముల్లో పరిమితికి మించి విద్యార్థులను కూర్చోబెడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఎంఈఓ, డిఈఓ,ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఈ అరాచకాలు సాగుతున్నాయన్నారు. కేవలం 10/10, స్టేట్ ర్యాంకులే ధ్యేయంగా విద్యార్థులను బట్టీ పట్టిస్తూ, వారిని తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో బోధన సాగడం లేదు. "ఇటీవల తమిళనాడు ముఖ్యమంత్రి జోసఫ్ విజయ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత అక్కడ సుమారు 13,000 పాఠశాలల్లో ఫీజులను నియంత్రించేలా కఠిన చర్యలు తీసుకున్నారు. అదే తరహాలో తెలంగాణ ప్రభుత్వం కూడా తక్షణమే ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకువచ్చి సామాన్య ప్రజలను ఆదుకోవాలి." అని చెప్యాల ప్రకాష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి టి. వై. బహుజన్, రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్, వేముల జగదీష్, గంగారపు రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శరవేగంగా కొన సాగుతున్న కొండాయి బ్రిడ్జి నిర్మాణ పనులు

- **బ్రిడ్జి పనులను పర్యవేక్షించిన జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు కాంగ్రెస్ నాయకులు**



**ఏటూరు నాగారం జూన్ 24 (పీపుల్స్ డైరీ) :** మంత్రి సీతక్క ఆదేశాల మేరకు కొండాయి బ్రిడ్జి పనులను సందర్శించిన ములుగు జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు మాట్లాడుతూ కొండాయి బుధవారం బ్రిడ్జి పిల్లర్లపై గడ్డర్స్ ఎక్కించడం జరిగింది. వాతావరణం సహకరిస్తే త్వరలో స్లాప్ వేసి 10 రోజుల్లో కొండాయి బ్రిడ్జి పనులు పూర్తి కావస్తుంది అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న చేసిన ఆరోపణలు ఖండిస్తూ మంత్రి సీతక్క 16 కోట్ల రూపాయలతో కొండాయి బ్రిడ్జిని మంజూరు చేయించి త్వరలోనే పనులు పూర్తి చేయించడం జరిగిందని ప్రజలను తప్పుదోవ పట్టించడానికి భూక్యా జంపన్న లేనిపోని ఆరోపణలు చేస్తున్నాడని అలా చేయడం వల్ల నాయకుడు కాలేడని అన్నారు. ఇలాంటి ఆరోపణలు ప్రజలు నమ్మలేరని కొండాయి గ్రామ ప్రజలు కష్టాల్లో బాధల్లో ఉన్నప్పుడు వారిని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎవరు పట్టించుకోలేదని ఎక్కడో ఉండి ఇక్కడ పరిస్థితిని తెలుసుకోకుండా మాట్లాడడం కరెక్ట్ కాదని అన్నారు. ప్రజలే నీకు తగు బుద్ధి చెబుతారని తెలియజేసినారు. దమ్ముంటే నువ్వు రేపు వచ్చి కొండాయి బ్రిడ్జిని చూడు పనులు ఏ విధంగా మ- ుమ్మురంగా జరుగుచున్నాయో చూసుకోవాలని అన్నారు మా మంత్రివర్యులు సీతక్క ఎప్పటికప్పుడు సదరు కాంట్రాక్టర్ తో మరియు అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేసుకుంటూ పనులను పూర్తి చేయిస్తున్నారని అన్నారు మంత్రి సీతక్క ఎక్కడ ఉన్నా ములుగు నియోజకవర్గంలో జరుగుతున్న పనులపై డేగ కన్ను వేసి పనులను ముమ్మురంగా చేపిస్తున్నారని తెలియ జేసినారు. ఇకముందు టిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలిసి తెలవక ఏది పడితే అది మాట్లాడితే కరెక్ట్ కాదని వారికి తగిన బుద్ధి చెబుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ముక్కెర లాలయ, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చేల వినయ్, పిఎసిఎస్ డైరెక్టర్ వంగపండ్ల రవి, కొండాయి సర్పంచ్ నాగార్జున్, షాపల్లి సర్పంచ్ రామ్ దేని రాజు, ఏటూరు నాగారం గ్రామపంచాయతీ వార్డు నెంబర్ ముమ్మనేని రమేష్, పాయం అనిల్, తిప్పనపల్లి రవీందర్ కుక్కల రాములు తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో విజయవంతం చేయాలి..జిల్లా వైద్య అధికారి మధుసూదన్



**భూపాలపల్లి జూన్ 24 పీపుల్స్ డైరీ :** భూపాలపల్లి ఈనెల 28న నిర్వహించనున్న పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని అధికారుల సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మధుసూదన్ పిలుపునిచ్చారు..పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి అని కోరారు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 0 నుండి 5 సంవత్సరాల పిల్లలు మొత్తం 34728 మంది వీరికి 296 బూతులు ఏర్పాటు చేసి 14 మొబైల్ టీంలు ,14 ట్రాన్సిస్ట్ టీమ్స్, ఏర్పాటు చేసి 11 84 మంది ఏఎన్ఎమ్స్ ఆశాలు డాక్టర్లు విధులు నిర్వహించినట్లుగా చేయడం జరిగినది 25 హైరిస్ ఏరియాను గుర్తించి అందులో 137 చిల్డ్రన్ లను గుర్తించడం జరిగినది ఈ కార్యక్రమ మును అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఒక్క పిల్లవాడు కూడా తప్పిపోకుండా 100% అందరూ పోలియో చుక్కలు వేయించుకోవాలని డి ఎం హెచ్ ఓ తెలియజేశారు.

**లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం**

లింగ నిర్ధారణ పరీక్ష చట్టరీత్యా నేరమని పరీక్ష చేయించిన వారు, చేసిన వారు, ప్రోత్సహించిన వారు, శిక్షార్హులు అవుతారని జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాల యంలో బుధవారం ఏర్పాటు చేసిన జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు, జిల్లాలో ప్రస్తుతం 14 స్కానింగ్ సెంటర్లు ఉన్నాయని ఇందులో ఐదు ప్రభుత్వాధీనంలో 9 ప్రైవేట్ సెంటర్లో పనిచేస్తున్నాయని తెలిపారు లింగ నిర్ధారణ పరీక్షల నిరోధంపై దృష్టి పెట్టాలన్నారు. పరీక్షలు చేయకూడదని లింగ నిద్ధరణ పరీక్ష నిషేధ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు అలా చేసిన చేయించి ప్రోత్సహించిన వారికి మూడేళ్లు జైలు శిక్షతోపాటు రూపాయలు 50 వేల జరిమానా విధిస్తారని ఆచరించారు ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే 944 0 586 98 2,నంబరుకు లేదా 630 323 9891 నంబరుకు వాట్సప్ చేయాలని , తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ అనీషా బేగం గైనకాలజిస్టు, డాక్టర్ సురేందర్ పీడియాట్రిషన్, సోషల్ వర్కర్లు, డెమో శ్రీదేవి మొదలగు వారు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుక ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌కు రక్షణ కల్పించాలి



**హుజురాబాద్, జూన్ 24, (పీపుల్స్ డైరీ) :** రిటైర్డ్ అదనపు డీజీపీ, మాజీ గురుకులాల కార్యదర్శి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ప్రజల పక్షాన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తున్నారని, అలాంటి నాయకుడికి రక్షణ తొలగించడం దురదృష్టకరమని మహాత్మా జ్యోతిరావు పూలే జ్ఞాన సూర్యుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అవార్డు గ్రహీత గడప రాజు స్వేరో అన్నారు. దేశ రక్షణ కోసం తన ప్రాణాలను పణంగా పెట్టి పోలీసు శాఖలో సేవలందించిన మాజీ అదనపు డీజీపీని నిర్లక్ష్యం చేయడం ప్రభుత్వాలకు తగదన్నారు. గురుకులాల కార్యదర్శిగా పనిచేసిన సమయంలో డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ తన ఉద్యోగాన్ని ఒక ఉద్యమంగా మార్చి వేలాది మంది పేద, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మరియు అగ్రవర్ణ పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారని పేర్కొన్నారు. అగ్గిపెట్టె కొనాలంటే కూడా కిలోమీటర్ల దూరం నడవాల్సిన పరిస్థితుల్లో ఉన్న గిరిజన బాలిక మాలావత్ పూర్ణను ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించే స్థాయికి తీసుకెళ్లి ప్రపంచానికి భారతదేశ ప్రతిభను చాటారని గుర్తుచేశారు. ఆయన సేవలను పలువురు జాతీయ నాయకులు కూడా కొనియాడారని తెలిపారు. గురుకులాల ద్వారా అనేక మంది విద్యార్థులు ఐఐటీలు, సైనిక్ స్కూల్లు, వైద్య, ఇంజినీరింగ్, సైనిక రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకున్నారని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా రుక్మాపూర్ సైనిక్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు సైతం ఉన్నత స్థాయిలో రాణించారని తెలిపారు. ఇలాంటి నాయకుడికి రక్షణ తొలగించడం వల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు, బహు జనులు, మేధావులు, కవులు, కళాకారులు, కార్మికులు, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌కు తగిన భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. – గడప రాజు స్వేరో మహాత్మా జ్యోతిరావు పూలే జ్ఞాన సూర్యుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అవార్డు గ్రహీత

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం.**



**హుజూరాబాద్, జూన్ 24, (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా హుజూరాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆఫీస్ ఇన్‌చార్జి వంశీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు కావస్తున్నప్పటికీ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని విమర్శించారు. కార్మికులకు వేతనాలు పెంచకపోగా, ప్రస్తుతం ఇస్తున్న రూ. 9,500 వేతనాలను కూడా నెలల తరబడి బకాయిలు ఉంచి చెల్లిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచి, వారిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రభుత్వ వేతనాలను గ్రీన్ ఛానల్ ద్వారా నేరుగా కార్మికుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని కోరారు. అలాగే పంచాయతీ కార్మికులందరినీ రెండో పీఆర్సీ పరిధిలోకి తీసుకురావాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా వంటి సంక్షేమ సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకెళ్లినప్పటికీ స్పందన లేకపోవడం బాధాకరమని, ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే కార్మికులు నిరవధిక సమ్మెకు సిద్ధమవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ హుజూరాబాద్ మండల కార్యదర్శి చొప్పదండి బిక్షపతి, నాయకులు భోగం రామస్వామి, ఇమ్మడి రాజు, శ్రీకాంత్, రాచపల్లి వంశీ, దేవునూరి లింగయ్య, రవి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# హలో ఉప సర్పంచ్ చలో హైదరాబాద్ విజయవంతం చెయ్యాలి

**దుస్స కుమార్ -ఉప్ప సర్పంచ్ ల రాష్ట్ర ఉపాధ్యక్షులు**




**సైదాపూర్ జూన్ 24( పీపుల్స్ డైరీ ) :** సైదాపూర్ మండల ఉపసర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో ఉపసర్పంచుల రాష్ట్ర ఉపాధ్యక్షులు దుస్స కుమార్ రాబోయే 'చలో హైదరాబాద్' కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దుస్స కుమార్ మాట్లాడుతూ.. తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై నేడు.జూన్ 25న హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన 'చలో హైదరాబాద్' నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల ఉపసర్పంచులు పెద్ద సంఖ్యలో పాల్గొని, తమ డిమాండ్ల సాధించాలని నినా దాలు చేస్తూ ఉపసర్పంచుల ముఖ్య డిమాండ్లు, చెక్ పవర్ రద్దుపై స్పష్టత ఉపసర్పంచుల 'చెక్ పవర్' రద్దుపై వస్తున్నటువంటి పుకార్లను, వదంతులను ప్రభుత్వం వెంటనే ఖండించాలని దీనిపై స్పష్టమైన అధికారిక ప్రకటన విడుదల చేయాలని డిమాండ్ చేశారు.గౌరవ వేతనం పెంపు సర్పంచులతో సమానంగా ఉపసర్పంచులకు కూడా నెలకు రూ. 5,000 గౌరవ వేతనం అందించాలి.వార్డు సభ్యులకు అలవెన్స్ గ్రామాల్లోని వార్డు సభ్యులకు నెలకు రూ. మూడు వేల చొప్పున అలవెన్స్ అందజేయాలి."ప్రభుత్వం ఉపసర్పంచుల హక్కులను కాలరాయకుండా, మాకు ఉన్న చెక్ పవర్ అధికారాలపై తక్షణమే స్పష్టత ఇవ్వాలి, సర్పంచులతో సమానంగా గౌరవ వేతనం అందించే వరకు మా పోరాటం ఆగదు." అని ఈ సందర్భంగా తెలియజేశారు

# రావల్‌కోల్‌లో క్రషర్ మిషన్ అనుమతులు రద్దు చేయాలి

**ఎక్కల్ దేవి శ్రీశైలం యాదవ్**

**మేడ్చల్, జూన్ 24(పీపుల్స్ డైరీ) :** ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని రావల్‌కోల్ గ్రామం సర్వే నంబర్ 111లో ప్రతిపాదిత నూతన క్రషర్ మిషన్లకు ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేయాలని ఎల్లంపేట్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు ఎక్కల్ దేవి శ్రీశైలం యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రషర్ మిషన్ల ఏర్పాటుకు వ్యతిరేకంగా గ్రామ రైతులు గత 40 రోజులుగా రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. రైతుల సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఇప్పటికే ఎంఆర్వో, ఆర్డీవో, జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహించినప్పటికీ అధికారులు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.రైతుల జీవనాధారమైన వ్యవసాయ భూములు, పర్యావరణంపై క్రషర్ మిషన్ల ప్రభావం తీవ్రంగా ఉంటుందని రైతులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. రైతులు పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినా సంబంధిత అధికారులు సమస్యను పట్టించు కోకపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం జోక్యం చేసుకుని రైతుల అభ్యం తరాలను పరిగణనలోకి తీసుకొని క్రషర్ మిషన్ అను మతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులతో కలిసి మరింత పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మామిండ్ల వెంకటేష్, పిట్ల సాయిలు, పిట్ల శ్రీధర్, వై.భిక్షపతి, బంటు మల్లేష్, బంటు నర్సింగరావు, వై.పెంటయ్య, వై.నగేష్ తదితరులు పాల్గొన్నారు



# గోధుమకుంటలో ఘనంగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం

- **మాజీ ఎంపీటీసీ మాజీ వార్డ్ సభ్యులు మంచాల ప్రవీణ్ కుమార్**

**మేడ్చల్ కీసర జూన్ 24(పీపుల్స్ డైరీ):-** నాగారం డివిజన్ పరిధిలోని గోధుమకుంట గ్రామంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించబడింది. గ్రామంలోని అర్హులైన మహిళలకు చీరలను పంపిణీ చేస్తూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలపై నాయకులు వివరించారు.ఈ కార్యక్రమంలో గోధుమకుంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీర కుమార్, మాజీ ఎంపీటీసీ, వార్డు సభ్యుడు మంచాల ప్రవీణ్ కుమార్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు వంగేటి రవీందర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు చీర శేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చీర అజయ్తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఇందిరమ్మ చీరలను అందుకున్న మహిళలు ప్రభుత్వం అందిస్తున్న ఈ సంక్షేమ కార్యక్రమంపై సంతోషం వ్యక్తం చేశారు. పేద, మధ్యతరగతి మహిళలకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళలు ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అనేక పథకాలను అమలు చేస్తోందని, వాటిని ప్రతి అర్హులైన లబ్ధిదారునికి చేరవేయడానికి పార్టీ శ్రేణులు కృషి చేస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను గ్రామ స్థాయిలో ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా నిరంతరం పనిచేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.



# డి టి ఓ..వెంకన్న మృతిపై విచారణ వేగవంతం..

- **డి.టి.ఓ వెంకన్న మృతి చెందిన ప్రదేశాన్ని పరిశీలించిన జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ చంద్ర శేఖర్ గౌడ్..**

**భూపాలపల్లి జూన్ 24 పీపుల్స్ డైరీ :** ఈ నెల 22 వ తేదీ ఉదయం భూపాల పల్లి ఆర్టిఓ ఆఫీస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన జిల్లా రవాణా శాఖ అధికారి వెంకన్న మృతి పై విచారణ జరపడానికి రాష్ట్ర ప్రభుత్వం జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ చంద్ర శేఖర్ గౌడ్ ను విచారణ అధికారి గా నియమించింది.ఈ విచారణ లో భాగంగా బుధవారం విచారణ అధికారి చంద్ర శేఖర్ గౌడ్ భూపాలపల్లికి విచ్చేసి సమగ్ర విచారణ చేపట్టారు.ఈ విచారణలో భాగంగా మొదట ఘనపూర్ పోలీస్ స్టేషన్ లో పోలీస్ అధికారులతో సమావేశమయ్యారు. సంఘటనకు సబంధించి పోలీసులు చేపట్టిన ప్రాథమిక దర్యాప్తు వివరాలను స్టేషన్ సి ఐ కరుణాకర్ రావు, ఎస్ ఐ అశోక్ లను అడిగి తెలుసుకున్నారు. తర్వాత లారీ డ్రైవర్ ను, లారీ ఓనర్ మరియు హార్వెస్టర్ డ్రైవర్ ను విచారించారు. తర్వాత జెన్ కో అధికారులతో సమావే శమయ్యి ఆ రోజు లారీ లో ఉన్న బొగ్గు వివరాలు తెలుసుకున్నారు.తర్వాత సంఘటనా స్థలానికి చేరుకుని నలుగురు ప్రత్యక్ష సాక్షులను విచారించారు.సీన్ రీ కన్స్ట్రక్షన్ చేసి సంఘటన జరిగిన పరిస్థితులను విశ్లేషించారు. సమీపం లోని సీసీ టీవీ ఫుటేజీని పరిశీలించారు. తర్వాత బొగ్గు లోడింగ్ పాయింట్ అయిన తాడిచర్ల కు వెళ్లి అక్కడ ఓపెన్ కాస్ట్ ప్రతినిధులతో సమావేశమయ్యి ఆరోజు ఆ లారీ లోడ్ రికార్డులను పరిశీలించారు.విచారణ అధికారి చంద్ర శేఖర్ గౌడ్ వెంట మోటారు వాహన తనిఖీ అధికారులు జంగ్లీ శ్రీనివాస్, శివపల్లి శ్రీనివాస్, బారగాడి శ్రీనివాస్, ఘన్ పూర్ సి ఐ కరుణాకర్ రావ్ ఎస్ ఐ అశోక్ , భూపాలపల్లి ఏ ఎం వి ఐ లు ఫాహిమా సుల్తానా, సుందర్ లాల్, శ్రీనివాస్ ఉన్నారు. ఒకటి రెండు రోజుల్లో సం ఘటన కు సంబంధించిన ప్రాథమిక నివేదిక వివరాలను రవాణా కమిషనర్ కు అందజేయనున్నారు



# కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన సి హెచ్ నరసింహ రాజును బిజెపి మండల్ నాయకుల సత్కారం



**వీణవంక జూన్ 24( పీపుల్స్ డైరీ) :** నరసింహ రాజుకు శుభాకాంక్షలు తెలిపిన బిజెపి జిల్లా అధ్యక్షులు కృష్ణ రెడ్డి అలాగే ఆయనకు శాలువాతో సన్మానం చేసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల నాయకులు మాట్లాడుతూ, ఆర్ఎంపి పీఎంపీ సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ వైద్యుల సమస్యల పరిష్కారానికి నరసింహ రాజు కృషి చేయాలని ఆకాంక్షించారు. జిల్లా అధ్యక్షులుగా ఆయన ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఆయన నాయకత్వంలో సంఘం మరింత అభివృద్ధి చెందుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. నరసింహ రాజు తన పై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు.జిల్లా వ్యాప్తంగా ఆర్ఎంపి పీఎంపీ వైద్యుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఉడుత కుమార్, ముత్యాల రవీందర్,గొడుగు వినోద్,మడికొండ వెంకన్న,మల్లేష్ కార్యకర్తలు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ నియోజకవర్గంలో బీఎస్పీ ముఖ్య కార్యకర్తల సమావేశం



**హుజూరాబాద్, జూన్ 24, (పీపుల్స్ డైరీ) :** బహుజన్ సమాజ్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ అధ్యక్షుల ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశానికి గిన్నారపు మహేందర్ అధ్యక్షత వహించారు. కార్యక్రమం ప్రారంభంలో మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మాన్యశ్రీ కాన్షీరాం చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జోన్ ఇన్‌చార్జి పల్లె ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ, రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బూత్ స్థాయి కమిటీలను బలోపేతం చేయాలని కార్యకర్తలకు సూచించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు బీఎస్పీ సిద్ధాంతాలు, బహుజన రాజ్య స్థాపన లక్ష్యాన్ని గ్రామస్థాయి వరకు విస్తరించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్‌చార్జి డా. అంబాల ప్రభాకర్, సీనియర్ నాయకులు దొడ్డే సమ్మయ్య, మారపెల్లి మొగిలయ్య, గరిగె చంద్రయ్య, ఈదునూరి రమేష్, రాచపెల్లి రమేష్, ఇల్లందుల రమేష్, రాజు అగ్నితేజ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్



**సైదాపూర్ జూన్ 24 ( పీపుల్స్ డైరీ) :** హుస్నాబాద్ నియోజకవర్గంలోని సైదాపూర్ మండలం దుద్దెనపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్వీ యూత్ నాయకులు దూల సురేష్ దంపతుల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ వారి దాంపత్య జీవితం ఆనందంగా, సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆయన నూతన దంపతులను ఆశీర్వదించారు. అనంతరం స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ముచ్చటించిన సతీష్ కుమార్, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెన్నంపల్లి సింగిల్ విండో అధ్యక్షులు బిల్లా వెంకట్ రెడ్డి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సోమరపు రాజయ్య ఉపసర్పంచ్ రాజు నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయ 15వ వార్షికోత్సవం



**మేడ్చల్, జూన్ 24 (పీపుల్స్ డైరీ):-** మేడ్చల్ పట్టణంలోని ఇందిరా నగర్ కాలనీలో గల శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయ 15వ వార్షికోత్సవ వేడుకలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆశీర్వాదాలు పొందారు. వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా రామన్న గారి సంతోష్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు, కాలనీ ప్రజలు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.అలాగే మేడ్చల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధి, భక్తుల సంక్షేమం కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పానుగంటి లచ్చయ్య, పానుగంటి మల్లేష్, డబిల్‌పూర్ రాములు, ఉషాంగారం స్వామి, ఉస్మానియా యాదగిరి, రావల్‌కోల్ యాదగిరి, పానుగంటి రవి, పానుగంటి మహేష్ కుమార్‌తో పాటు కాలనీ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎలిషెట్టిపల్లి లో హృదయ విదాకర సంఘటన




**ఏటూరునాగారం జూన్ 24 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని ఎలిషెట్టిపల్లి లో హృదయ విదాకర సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా...ఎలిశెట్టిపల్లి గ్రామానికి చెందిన రాకేష్ అనే యువకుడు తీవ్ర అనారోగ్యనికి గురైన సందర్భంగా రాకేష్ ని తెప్ప పై ఉదృతంగా ప్రవహిస్తున్న వాగు పై స్థానికులు. దాటించారు. మంగళవారం కురిసిన భారీ వర్షానికి జంపన వాగు ఉదృతంగా ప్రవహిస్తుంది. జంపన్నవాగు ముంగిపొర్లడంతో ఎలిషెట్టిపల్లి మండల కేంద్రానికి రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వెళ్లాలంటే తెప్ప తో వాగు దాటాల్సిన పరిస్థితి. తీవ్ర అనారోగ్యనికి గురైన రాకేష్ ని స్థానిక యువకులు తెప్ప పై వాగు దాటించారు. ఎలిశెట్టి వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# కేజీబీవీ లో బోధనకు మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తుల ఆహ్వానం

**ఏటూరు నాగారం జూన్ 24 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని ఐటీడీఏ పరిధిలోగల కస్తూరిబా గాంధీ బాలికల (కేజీబీవీ) ఈ విద్యా సంవత్సరం గాను తాత్కాలిక ప్రాతిపదికన భోజన కోసం అర్హత కలిగిన మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు స్పెషల్ ఆఫీసర్ ఎం అరుణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీజీ సి ఆర్ టీ ఈ ఫిజిక్స్ సి ఆర్ టి ఈ తెలుగు సబ్జెక్టుల పోస్టులకు స్థానిక మహిళలకు మొదటి ప్రాధాన్యం ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి అర్హత గల అభ్యర్థులు తమ తమ ధృవపత్రాలతో ఈ నెల 29వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# వి వో భవన నిర్మాణ పనులను పరిశీలించిన ఏఎంసీ చైర్మన్ సుధాకర్



**సైదాపూర్ జూన్ 24 ( పీపుల్స్ డైరీ ) :** సైదాపూర్ మండలంలోని వెనెకెపల్లి మహిళా సంఘాల భవన నిర్మాణ పనులను సర్పంచి మునిపాల సునీత రవీందర్ ఆధ్వర్యంలో చేపట్టగా బుధవారం రోజున వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ తోపాటు సర్పంచి సునీత తో పంచాయతి రాజ్ ఏఈ మజీద్ హుస్సేన్ పనులను పరిశీలించారు ఈ సందర్భంగా చైర్మన్ సుధాకర్ మాట్లాడుతూ మండల కేంద్రంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో మహిళా సంఘాల భవనాలను నిర్మించడం మహిళలకు పెద్ద పీట వేసినట్లని వెంటనే పనులు పూర్తిచేసి మంత్రి చేతుల మీదుగా ప్రారంభించాలని సర్పంచ్ ని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి రవీందర్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చల్లూరి రవీందర్ విహెచ్పిఎస్ అధ్యక్షులు బిక్షపతి వారి వెంట ఉన్నారు

# మల్బరీ సాగుతో అధిక లాభాలు



**భీమదేవరపల్లి జూన్ 24(పీపుల్స్ డైరీ ) :**మార్కెట్ పరిస్థితుల ప్రభావం వల్ల రైతులు వ్యవసాయ విధానాలలో సాంప్రదాయ వ్యవసాయానికి బదులు మల్బరీ సాగు వంటి పంటలపై దృష్టి సారిస్తున్నారు.ప్రభుత్వ పథకాలు వ్యవసాయ యాంత్రికరణ ఆధునిక వ్యవసాయ పద్ధతులు వల్ల మల్బరీ సాగు వైపు దృష్టి సారిస్తున్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో సుమారు 30 ఎకరాల వరకు రైతులు మల్బరీ సాగుచేస్తూ ప్రభుత్వ సబ్సిడీలు అందుకుంటూ అధిక లాభాలను పొందుతున్నారు. సమగ్ర సిల్క్-2 పథకంలో భాగంగా నూతనంగా సాగు చేసే రైతులకు ప్రభుత్వం నుండి వివిధ రకాల సబ్సిడీలు రైతులు వర్తిస్తున్నాయి అని భీమదేవరపల్లి సెరికల్చర్ ఆఫీసర్ సంజీవరెడ్డి తెలిపారు. రెండు ఎకరాలు ఒక యూనిట్ గా తీసుకొని సాగు చేసుకుంటే రైతుకు, తోట తో పాటు షెడ్డు ఇతర సౌకర్యాలు అన్నీ కలిపి బీసీ ఇతర రైతులకు 4 లక్షల వరకు, ఎస్సీ ఎస్టీ రైతులకు 6 లక్షల వరకు ప్రభుత్వం నుండి సబ్సిడీలు, రాయితీల రూపంలో అందుతాయని తెలియజేశారు.భీమదేవరపల్లి లాంటి మెట్ట ప్రాంతంలో మల్బారి సాగుకు అనుకూలమైన ప్రాంతమని రైతులు పట్టు పరిశ్రమ వైపు దృష్టిసారించి అధిక లాభాలను ఉండవచ్చని తెలిపారు.సెరికల్చర్ డిపార్ట్మెంట్ నుండి అధికారులు సాంకేతిక సహాయంతో పాటు ఎప్పటికప్పుడు సలహాలు ఇస్తూ కొత్త రైతులకు సహకారం అందిస్తారని రైతులు మల్బరీ సాగు చేసి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కొత్తగా మల్బరీ సాగు చేసుకోవాలనుకున్న రైతులు భీమదేవరపల్లి సెరికల్చర్ ఆఫీసర్ సంజీవరెడ్డి 8977714609 సంప్రదించగలరు.

# వంగర రైతు వేదికలో విత్తనమేళా ప్రారంభం



**భీమదేవరపల్లి, జూన్ 24: (పీపుల్స్ డైరీ ) :** రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచి,వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'విత్తన మేళా' మండలం లోని వంగర రైతు వేదికలో బుధవారం ప్రారంభమైంది.గ్రామ సర్పంచ్ గజ్జెల సృజన రమేష్....వ్యవసాయ విస్తరణ అధికారి రవితేజ,వార్డ్ సభ్యులు,స్థానిక రైతుల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రైతు వేదికలో ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన 7 రకాల వరి సన్న రకాలు ఇక్కడ లభిస్తాయి. సర్పంచ్ సృజన రమేష్ మాట్లాడుతూ..."రైతులందరికీ నాణ్యమైన సాగు దిగుబడి రావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ మేళాను ఏర్పాటు చేసింది.వంగర రైతు వేదికలో అందుబాటులో ఉన్న ఈ సదుపాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వంగర వ్యవసాయ విస్తరణ అధికారి రవితేజ,ఇన్చార్జి ఉప సర్పంచ్ మారం సతీష్,వార్డ్ మెంబర్లు గజ్జెల రమేష్, శ్రీ రామోజు మొండయ్య, ముల్కనూర్ కోఆపరేటివ్ సొసైటీ వంగర గోదాం కీపర్ సతీష్, స్థానిక రైతులు చెప్యాల రామచంద్రారెడ్డి, ఒల్లాల తిరుపతి,బత్తిన అశోక్,ప్రదీప్ రెడ్డి,కాల్వ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ టి ఐ సమాచార హక్కు సాధన కమిటీ డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీగా మాట్ల రాజేష్



**కమలాపూర్ జూన్ 24 (పీపుల్స్ డైరీ) :** కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన మాట్ల రాజేష్ జాయింట్ ఆర్టిఐ సమాచార హక్కు సాధన కమిటీ డిస్టిక్ సెక్రటరీగా ఎన్నుకోబడ్డారు. గత కొంతకాలంగా కొన్ని కీలక విషయాలపై, ప్రజలకు సంబంధించిన సమస్యల పై ఆర్టిఐ ద్వారా సమాచారం సేకరించి వాటి పరిష్కారానికి అధికారులతో మాట్లాడి కృషి చేయడం, ఆర్టిఐ ని సద్వినియోగంగా ఉపయోగించి సమాజంలో జరుగుతున్న కొన్ని అక్రమాలను వెలుగులోకి తీసుకురావడంలో కూడా తను కీలక పాత్రను పోషించినందుకు అది గుర్తించిన ఆర్టీఐ సమాచార హక్కు సాధన కమిటీ జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షులు సూర స్రవంతి హైదరాబాద్ రవీంద్ర భారతి లో జరిగిన ఆర్టిఐ అవగాహన సదస్సులో హనుమకొండ జిల్లా జాయింట్ సెక్రటరీగా మాట్ల రాజేష్ ను నియమించారు. తనపై నమ్మకం ఉంచి తనను జిల్లా సెక్రటరీగా నియమించినందుకు జాతీయ అధ్యక్షులకి, రాష్ట్ర అధ్యక్షులకి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అనుమతి లేకుండా పాఠ్యపుస్తకాల నిల్వ

### సీజ్ చేసిన మండల విద్యాధికారి



**భీమదేవరపల్లి జూన్ 24 (పీపుల్స్ డైరీ ) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామం లో నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి అనుమతి లేకుండా పాఠ్యపుస్తకాలను నిల్వ ఉంచిన ఒక గదిని మండల విద్యాధికారి, అధికారులు బుధవారం సీజ్ చేశారు.స్థానిక ప్రాంతంలో శ్రీ చైతన్య విద్యా సంస్థ కు చెందిన పాఠ్యపుస్తకాలను ఒక గదిలో రహస్యంగా దాచి ఉంచినట్లు అధికారులకు నమ్మదగిన సమాచారం అందింది.సమాచారం అందుకున్న వెంటనే మండల విద్యాధికారి సునీతా రాణి తన సిబ్బందితో కలిసి సదరు ప్రాంతాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.పుస్తకాల నిల్వకు సంబంధించి ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో ఆ గదిని తక్షణమే సీజ్ చేసి తాళం వేశారు.ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి, బాధ్యులపై శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ అధికారులు స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకుల మనోజ్, జిల్లా కార్యదర్శి మాలోతు రాజేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న మహిళా సాధికారత తెలుగు అసోసియేషన్

- మహిళా సాధికారత తెలుగు అసోసియేషన్ మండల కోఆర్డినేటర్‌గా చెల్పూర్ సర్పంచ్ వంతడుపుల కస్తూరి



**హుజూరాబాద్, జూన్ 24 (పీపుల్స్ డైలీ) :** మహిళల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న మహిళా సాధికారత తెలుగు అసోసియేషన్ హుజూరాబాద్ మండల కోఆర్డినేటర్‌గా చెల్పూర్ గ్రామ సర్పంచ్ వంతడుపుల కస్తూరి నియమించబడినది. ఈ మేరకు హైదరాబాద్‌లోని జూబ్లీ కన్వెన్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు. గత నలభై సంవత్సరాలుగా హనుమంతుల జాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో ఈ సంస్థ పేద, వెనుకబడిన మహిళల అభివృద్ధి కోసం సేవలు అందిస్తోంది. ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు, గ్రంథాలయాల నిర్మాణంతో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ మహిళా సాధికారతకు కృషి చేస్తోంది.రాష్ట్రంలోని మహిళలు విద్య, వైద్యం, ఆర్థిక, సామాజిక రంగాల్లో మరింత పురోగతి సాధించాలనే లక్ష్యంతో సంస్థ పనిచేస్తోంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు. మహిళల అభివృద్ధి కోసం చక్కటి వేదికను ఏర్పాటు చేసిన హనుమంతుల జాన్సీ రెడ్డిని వారు అభినందించారు. కోఆర్డినేటర్లు సేవా భావంతో పనిచేసి మహిళల అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.ఈ సందర్భంగా వంతడుపుల కస్తూరి మాట్లాడుతూ, హుజూరాబాద్ మండలంలో ఆర్థిక ఇబ్బందులతో చదువుకుంటున్న ప్రతి అమ్మాయికి తనవంతు సహాయం అందిస్తానని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ఎదగడానికి కృషి చేస్తానని, మహిళలకు ఎలాంటి ఆపద వచ్చినా అండగా నిలుస్తానని పేర్కొన్నారు. మండల కోఆర్డినేటర్‌గా ఎంపికైన వంతడుపుల కస్తూరిని మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పార్టీలో బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుండి భారీ చేరికలు

- కమలాపూర్ బస్టాండ్ లో పూర్తిస్థాయిలో పూర్తి చేస్తానన్నా ప్రణవ్ బాబు
- సంక్షేమ పథకాలకు ఆకర్షితులై భారీ చేరికలు



**కమలాపూర్ జూన్ 24 (పీపుల్స్ డైరీ) :** కమలాపూర్ మండల కేంద్రంలో డాక్టర్ మౌటం కుమారస్వామి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీలో చేరికల కార్యక్రమన్ని కమలాపూర్ పద్మశాలి కమ్యూనిటీ హాల్లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించారు. టిఆర్ఎస్ బిజెపి పార్టీల నుంచి భారీ చేరికలు జరిగాయి. సుమారు 200 మంది కమలాపూర్ మండలంలోని అన్ని గ్రామాలనుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి పెద్ద ఎత్తిన కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈరోజు చేరికలో విశేషం మహిళలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరడం విశేషమని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు కొనియాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా మధ్యలో వదిలేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మరమ్మతు చేసి అర్హులైన నిరుపేదలకు ఇవ్వడానికి ముందుకు వచ్చిందని, అంతేకాకుండా గత ప్రభుత్వంలో పది సంవత్సరాల నుంచి పేదవాడు సొంతింటి కాలాన్ని నిర్లక్ష్యం చేసిన మా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేదల కలను నెరవేరుస్తుందని గ్రామాల్లో వెళ్ళినప్పుడు లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందాన్ని చూసి కాంగ్రెస్ పార్టీ పట్ల సంతృప్తితో ఉన్నారని అర్థమవుతుందని అన్నారు. అంతేకాకుండా కమలాపూర్ బస్టాండు అసం పూర్తి గా మధ్యలో వదిలేసిన టిఆర్ఎస్ పార్టీని విమర్శిం చారు. అలాగే బస్టాండ్ పూర్తిస్థాయిలో నిర్మించి అతి త్వరలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సౌకర్య లను కల్పిస్తామని అన్నారు. అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రవీందర్, అన్ని గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు ఎంపీటీసీలు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశాలకు హాజరైన వొడితల ప్రణవ్



**హుజూరాబాద్ జూన్ 24 (పీపుల్స్ డైరీ) :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదలకు వరంగా మారిందని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ అన్నారు. బుధవారం హుజూరాబాద్ మండలం రాంపూర్ గ్రామం, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నూతన గృహ ప్రవేశ కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు.ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ మాట్లా డుతూ, నియోజకవర్గంలో మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు దాదాపు పూర్తి అయి లబ్ధిదారులు కొత్త ఇళ్లలోకి ప్రవేశించడం ఆనంద ంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో హుజూ రాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సుహాసిని, కౌన్సిలర్లు, హుజూరాబాద్ పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దామరంచపల్లి లో పెద్దమ్మ తల్లి బోనాలు



**రేగొండ జూన్ 24 పీపుల్స్ డైరీ :**గోరికొత్తపల్లి మండలం దామరాంచపల్లి గ్రామంలో ముది రాజ్ కులస్థుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి బోనాలను ముదిరాజ్ కుల స్థులు బుధవారం ఘన ంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం పెద్దమ్మ తల్లికి బోనాలు సమ ర్పించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సందర్భంగా మహిళలు బోనాలు ఎత్తుకుని డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాల మధ్య పురవీధులగుండా ఆలయానికి చేరుకుని అమ్మవారికి మొక్కులు సమర్పించారు.ముదిరాజ్ అధ్యక్షులు గంగారాబోయిన పాణి ఆధ్వర్యంలో బోనాలు జరుగగా ముదిరాజ్ కుల సంఘం ఉపాధ్యక్షులు ఆలేటి ఐలయ్య, మరియు గౌడ సంఘం నాయకులు ధోనికాల సమ్మయ్య, గ్రామస్తులు కడపాక రవి, గంగారాబోయిన రాజేందర్, ఆలేటి కుమార స్వామి, సమ్మయ్య, రమేష్, కుమార్, ఎల్లబోయిన కుమారస్వామి, ఆలేటి భిక్షపతి, దొనకల రవి, భారీ సంఖ్యలో మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు..

# మద్దూరు మండల డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

### అధ్యక్షుడుగా రఫత్ ఉమర్, ప్రధాన కార్యదర్శిగా మల్లేశం



**మద్దూరు, జూన్ 24:**సిద్దిపేట జిల్లాలోని మద్దూరు మండల కేంద్రంలో బుధవారం డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల కమిటీ కౌన్సిల్ నిర్వహించారు. ఈ కౌన్సిల్లో మండల కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీనికి ఎన్నికల అధికారిగా బాకి చంద్రభాను ఎన్నికల పరిశీలకులుగా శ్రీనివాస్ హాజరైనారు. మండల కమిటీ అధ్యక్షులుగా మహమ్మద్ రఫత్ ఉమర్, ప్రధాన కార్యదర్శిగా మల్లేశం, ఉపాధ్యక్షులుగా నర్సింలు, శిరీష కార్యదర్శిగా కవిత, ఆడిట్ కమిటీ కన్వీనర్గా రాజశేఖర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయులకు రావలసిన పిఆర్సీ, డిఏలను, హెల్త్ కార్డులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా మండలంలోని ఉపాధ్యాయ సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కారం కోసం ముం దుంటామని తెలిపారు.

# సమాచార హక్కు చట్టం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా మిట్టపల్లి సురేందర్ ఏకగ్రీవ ఎన్నిక



**హుజూరాబాద్, జూన్ 24 (పీపుల్స్ డైలీ):** నిజామాబాద్ నగరంలోని కపిల హోటల్ బ్యాంక్వెట్ హాల్‌లో నిర్వహించిన న్యాయ సేవా ప్రజా చైతన్య కమిటీ రాష్ట్రస్థాయి మహాసభలో సమాచార హక్కు చట్టం విభాగానికి సంబంధించిన కరీంనగర్ జిల్లా నూతన అ ధ్యక్షుడిగా హుజూరాబాద్‌కు చెందిన మిట్టపల్లి సురేందర్ ఏకగ్రీవం గా ఎన్నికయ్యారు. సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు చాపల కిరణ్ కుమార్, రాష్ట్ర సహాయ కార్యదర్శి పుచ్చల నాగేశ్ సూచనల మేరకు ఆయనను ఈ పదవికి ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మహాసభకు రాష్ట్ర, జిల్లా స్థాయిలోని వివిధ గ్రామాలు, మండలాలు, డివిజన్ల నుంచి ప్రతినిధులు, సమాచార హక్కు చట్టం కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.నూతనంగా ఎన్నికైన మిట్టపల్లి సురేందర్‌కు రాష్ట్ర అధ్యక్షుడు చాపల కిరణ్ కుమార్ చేతుల మీదుగా నియామక పత్రం, గుర్తింపు కార్డును అందజేశారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మిట్టపల్లి సురేందర్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లావ్యాప్తంగా సమాచార హక్కు చట్టం--2005పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, కమిటీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# రత్నగిరి ప్రభుత్వ పాఠశాలలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సదస్సు



**భీమదేవరపల్లి జూన్ 24(పీపుల్స్ డైరీ ) :** అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక, అక్రమ రవాణా నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని రత్నగిరి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వంగర ఎస్సై దివ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఎస్.ఐ. దివ్య మాట్లాడుతూ, నేటి యువత,విద్యార్థులు మాదకద్రవ్యాల (డ్రగ్స్ )బారిన పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. క్షణికానందం కోసం అలవాటు పడే డ్రగ్స్ వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా కుటుంబాలు రోడ్డున పడతాయని తెలిపారు.విద్యార్థులు చిన్న వయస్సు నుంచే క్రమశిక్షణ అలవర్చుకోవాలని, చదువుపై క్రీడలపై దృష్టి సారించాలని ఆమె పిలుపునిచ్చారు.మండలంలో ఎక్కడైనా డ్రగ్స్, గంజాయి వంటి నిషేధిత పదార్థాల విక్రయాలు లేదా అక్రమ రవాణా జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు రహస్యంగా ఉంచుతామని ఎస్.ఐ. తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంతకుముందు విద్యార్థులు డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేశారు.



## వైభవంగా 31 జంటల కళ్యాణ మహోత్సవం

### మంగళ వాయిద్యాలు, మేళ తాళాల నడుమ ఒక్కటైన జంటలు



**మట్టెవాడ, జూన్ 24 (పీపుల్స్ డైరీ):** వరంగల్ ములుగు రోడ్డులోని శివానంద గురు కల్చరల్ ట్రస్టు వారు అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హిందూ పేద జంటలకు సమిష్టి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ములుగు రోడ్డులోని సప్తధామంలో బుధవారం ఉదయం 8 గంటలకు మంగళ వాయి దాలు, వేద మంత్రోచ్ఛరణల మధ్య 31 జంటలకు వైభవంగా కళ్యాణ తంతు పూర్తి చేశారు. వధువుకు బంగారు పుస్తెలు, వెండి మట్టెలు, నూతన వస్త్రాలు, పూజా సామాను, వరుడికి నూతన వస్త్రాలు, పూజా సామాగ్రి ఇచ్చి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, భక్తుల సమక్షంలో వైభవంగా పెళ్లి వేడుకలు నిర్వహించారు. కొత్తగూడెం భద్రాద్రి జిల్లా నైంది గిరిజనులు, కోయలు 19 జంటలు, కొత్తగూడ నర్సంపేట నుండి 7 జంటలు, వరంగల్ నుండి 5 జంటలు రిజిస్టర్ చేసుకొని హిందూ సాంప్రదాయం ప్రకారం వివాహాలు చేసుకున్నారు. వనవాసి కల్యాణ పరిషత్ జాతీయ అధ్యక్షులు రామచంద్రయ్య , మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి, గట్టు మహేష్ బాబు, ఇతర వ్యాపారులు, ఆధ్యాత్మిక వేత్తలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. హాజరైన సుమారు 2,000 మంది అన్ని వర్గాల భక్తులకు, ప్రజలకు బ్రాహ్మణ విందు భోజనం ఏర్పాటు చేశామని మేనేజింగ్ ట్రస్టీ త్రిపురనేని గోపీచంద్ తెలిపారు. కార్యక్రమంలో ట్రస్టీలు ఎం.సదాశివుడు, బి.సాయి నారాయణ, జి.ఉమాశంకర్, వెంకటరమణ, భాస్కర్, మహిపాల్, పి.నరేష్, రాం ప్రసాద్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా విక్రయిస్తున్న మహిళ అరెస్ట్



**ఆత్మకూర్, జూన్ 24 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని అక్కంపేట గ్రామంలో నిషేధిత గుడుంబా విక్రయిస్తున్న ఓ మహిళను ఆత్మకూర్ పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల సమీపంలో ఉన్న కిరాణా దుకాణంలో గుడుంబా విక్రయాలు జరుగుతున్నట్లు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించారు. తనిఖీల్లో ఊగా కవిత (భర్త రామకృష్ణ) వద్ద సుమారు 15 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నారు. ఒక్కోటి సుమారు 2.5 లీటర్ల సామర్థ్యం గల ఆరు ప్లాస్టిక్ సీసాల్లో గుడుంబా నిల్వ ఉన్నట్లు గుర్తించారు. విచారణలో కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా తక్కువ ధరకు గుడుంబా కొనుగోలు చేసి గ్రామంలో అధిక ధరకు విక్రయిస్తున్నట్లు ఆమె ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. లీటర్‌కు రూ.400 చొప్పున విక్రయిస్తున్నట్లు సమాచారం. నిందితురాలిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసిన పోలీసులు, అనంతరం పరకాల మెజిస్ట్రేట్ ముందు రిమాండ్‌కు హాజరుపరిచారు. అనంతరం సిఐ సంతోష్ మాట్లాడుతూ గుడుంబా విక్రయం చట్టరీత్యా నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆత్మకూర్ పోలీసులు హెచ్చరించారు.

# ప్రభుత్వం పేదల ఇండ్ల కూల్చివేతను ఆపాలి!

### 27న ఏకశిలా పార్కు వద్ద నిరసన




విలేకరుల సమావేశంలో వామపక్ష నాయకులు మేకల రవి, రంగయ్య, పెద్దారపు రమేష్, గంగుల దయాకర్

**మట్టెవాడ, జూన్ 24 (పీపుల్స్ డైరీ):** గత పది రోజులుగా మహానగరంలో పేదలు వేసుకున్న గుడిసెలను గోపాలపురం చెరువు, గుండ్ల సింగారంలో కూల్చివేశారు. మరికొన్ని పేదల గుడిసెలను కూల్చాలనే ప్రయత్నాలు చేస్తున్నారు. తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకొని వెంటనే గుడిసెల కూల్చివేతను ఆపాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మేకల రవి, సిపిఎం జిల్లా కార్యదర్శి రంగయ్య, ఎంసిపిఐ యు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గంగుల దయాకర్ లు డిమాండ్ చేశారు. శివనగర్ లోని సిపిఐ పార్టీ కార్యాలయంలోవామపక్ష పార్టీల ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు సంయుక్తంగా మాట్లాడుతూ పేద ఇండ్లకు పట్టాలు ఇవ్వాలని మహానగరంలో అనేకమంది భూ కబ్జాదారులు ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని వ్యాపారం చేస్తూ చెలామణి అవుతున్న వారిపైన ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిలువ నీడలేని నిరుపేదలు కిరాయి కట్టలేక ప్రభుత్వ భూములు చెరువులలో గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తుంటే పేదల ఇండ్లను ఎలాంటి హెచ్చరిక లేకుండా కూల్చివేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని వారన్నారు. ఈ మధ్యకాలంలో గోపాలపురం చెరువు, గుండ్ల సింగారంలో పేదల ఇండ్లను కూల్చారు. అదే సర్వే నెంబర్లలో అనేకమంది బిల్డింగ్ కట్టుకొని నివాసం ఉంటుంటే వారి జోలికి పోకుండా పేదల ఇండ్లనే కూల్చడం వల్ల పేదలు ఆర్థికంగా పెద్ద ఎత్తున నష్టపోవడమే కాకుండా వారి కుటుంబాలను రోడ్డున పడ్డాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇల్లు లేని పేదలందరికీ ఇల్లు ఇస్తామని చెప్తున్న ప్రభుత్వం అందుకు విరుద్ధంగా పేదల ఇండ్లను కూల్చడం అనేది అత్యంత హేయమైన చర్య అని వారన్నారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని పేదల ఇండ్ల కూల్చివేతను ఆపాలని పేదలు వేసుకున్న ఇళ్లకు ఇంటి పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని వారు కోరారు. ఈ సమస్యలు పరిష్కారం చేయకపోతే వామపక్ష పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని గతంలో జరిగిన విద్యుత్ ఉద్యమంలాగా భూ పోరాట ఉద్యమాన్ని నిర్వహించి రాష్ట్రంలో ఉన్న ప్రతి ప్రభుత్వ భూమిని పేద ప్రజలకు పంచుతామని మేకల రవి, రంగయ్య, పెద్దారపు రమేష్, దయాకర్‌లు హెచ్చరించారు. అందులో భాగంగానే ఈనెల 27న వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఏకశిలా పార్కువద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం ఉంటుందని, జూన్ 1న రాష్ట్రవ్యాప్తంగా అన్ని కలెక్టరేట్ల ముట్టడి ఉంటుందని, అదేవిధంగా జూన్ 6న ఇందిరాపార్క్ వద్ద వేలాది పేద ప్రజలతో ధర్నా ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పనాస ప్రసాద్, కార్యవర్గ సభ్యులు గన్నారపు రమేష్, సంగి ఏలేందర్, సిపిఎం నాయకులు సింగారపు బాబు, ఎంసిపిఐయు నాయకులు నర్ర ప్రతాప్, ముక్కెర రామస్వామి, సిపిఎం నాయకులు ఓదేలు, సిపిఐ నాయకులు రాచర్ల రాజేందర్ పాల్గొన్నారు.



## ఆత్మకూరు గడిలో సినిమా షూటింగ్



**ఆత్మకూరు, జూన్ 24(పీపుల్స్ డైరీ) :** ఆత్మకూరు మండల కేంద్రంలోని చారిత్రక గడిలో బుధవారం ఫైన్ స్టూడియో బ్యానర్‌పై తెరకెక్కుతున్న "ప్రొడక్షన్ నెం.2" సినిమా చిత్రీకరణ ప్రారంభమైంది. ఆత్మకూరు సీఐ ఆర్ సంతోష్ క్లాప్ కొట్టి షూటింగ్‌ను ప్రారంభించారు. దర్శకుడు నేరెళ్ల దేవేందర్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా వెంకటాపూర్, ఆత్మకూరు మండలాల్లోని పలు ప్రాంతాల్లో చిత్రీకరణ చేపడుతున్నారు. గడిలో పటేల్ పాత్రధారి దామోదర్ గౌడ్‌పై కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. ఈ సందర్భంగా సీఐ సంతోష్ మాట్లాడుతూ చారిత్రక కట్టడంలో సినిమా షూటింగ్ జరగడం ఆనందంగా ఉందన్నారు. చిత్రబృందం విజయవం తంగా చిత్రీకరణ పూర్తి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గడి యజమాని ప్రవీణ్ రెడ్డి, నిర్మాత వేణు యాదవ్, దర్శకుడు నేరెళ్ల దేవేందర్, కో-డైరెక్టర్ ఆర్య అరవింద్, గేయరచయిత రాజ్‌కుమార్, డీఓపీ తరుణ్, ఎడిటర్ యూనిక్‌తో పాటు చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

## ఢిల్లీ పార్లమెంట్‌లో కేయు విద్యార్థిని సంధ్య బారెడ్డి ప్రతిభ



**హనుమకొండ, జూన్ 24 (పీపుల్స్ డైరీ) :** కాకతీయ విశ్వవిద్యాలయా నికి చెందిన విద్యార్థిని సంధ్య బారెడ్డి ఢిల్లీలోని భారత పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో నిర్వహించిన వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ -- 2026 కార్యక్రమంలో విజయవంతం గా పాల్గొని తిరిగి విశ్వవిద్యాలయానికి చేరుకున్నారు. దేశవ్యాప్తంగా ఎంపికైన యువ ప్రతినిధులతో జరిగిన ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో సంధ్య నాలుగు దశల చర్చల్లో పాల్గొన్నారు. ప్రారంభ వ్యాఖ్యలు, ప్రశ్నల సమాధానాలు, సంక్షిప్త చర్చ వంటి వివిధ పార్లమెంటరీ ప్రక్రియల్లో తన ప్రతిభను చాటుకున్నారు. భారత పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో తొలిసారిగా నిర్వహించిన ఈ చర్చల్లో సంధ్య "నారీ శక్తి వందన్ నుండి వికసిత్ భారత్ -- 2047 వరకు" అనే అంశంపై ప్రభావవంతమైన ప్రసంగం చేశారు. తన ప్రసంగంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను దేశస్థాయిలో చక్కగా ప్రతిబింబించారు. ముఖ్యంగా పోచంపల్లి చీరల ప్రత్యేకత, ఆదిలాబాద్ గిరిజన మహిళా పారిశ్రామికవేత్తల కృషి, మహువా లడ్డూల విజయగాథలను ప్రస్తావించారు. ఆదిలాబాద్ గిరిజన మహిళా పారిశ్రామికవేత్తల విజయాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన "మన్ కీ బాత్" కార్యక్రమంలో ప్రశంసిం చిన విషయాన్ని కూడా ప్రస్తావించారు. ఈ సందర్భంగా సంధ్యకు మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రశంసాపత్రం అందజేయబడింది. అలాగే లోక్‌సభ మాజీ స్పీకర్ ఓం బిర్లా మరియు కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డా. మన్సుఖ్ మాండవీయతో సమావేశమై యువత పాత్ర, దేశాభివృద్ధిలో వారి బాధ్యతలపై విలువైన సూచనలు పొందారు. కాకతీయ విశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్థిని జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచడం పట్ల విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## ఏఐ, డిజిటల్ లెర్నింగ్‌పై ప్రత్యేక శిక్షణ ప్రారంభం

### ప్రిన్సిపాల్ డా. డి. రాజు ఆదేశాల మేరకు 5వ సెమిస్టర్ విద్యార్థులకు శిక్షణ




**కేసముద్రం, జూన్ 24 (పీపుల్స్ డైరీ) :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కేసముద్రంలో ప్రిన్సిపాల్ డా. డి. రాజు ఆదేశాల మేరకు 5వ సెమిస్టర్ విద్యార్థులకు ఏఐ, డిజిటల్ లెర్నింగ్‌పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమం తెలంగాణ ప్రభుత్వ ఉన్నత విద్యా శాఖ మార్గదర్శకత్వంలో నిర్వహించబడుతోంది. విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించడం, డిజిటల్ యుగానికి అవసరమైన నైపుణ్యాలను అందించడం, ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం ఈ శిక్షణ ప్రధాన లక్ష్యం. శిక్షణలో భాగంగా ఏఐ ప్రాథమిక అంశాలు, మెషిన్ లెర్నింగ్, డిజిటల్ టూల్స్ వినియోగం, డేటా విశ్లేషణ, సైబర్ భద్రత, డిజిటల్ కమ్యూనికేషన్ మరియు ఉద్యోగ అవకాశాలకు సంబంధించిన అంశాలపై నిపుణులు విద్యార్థులకు అవగాహన కల్పిస్తారు. కళాశాల నోడల్ అధ్యాపకులు మాట్లాడుతూ, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని భవిష్యత్తు సాంకేతిక రంగాల్లో రాణించేం దుకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించా రు. ఈ శిక్షణ కార్యక్రమంలో నోడల్ అధ్యాపకులు సి. హెచ్. మైసయ్య, ఎస్.కె. సలీం, బి.మంజులతో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సిద్ధార్థ, వందన పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

### ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి దివాకర్‌కి వినతిపత్రం



ఎంఈఓకు వినతి పత్రం అందజేస్తున్న సాగర్

**గోవిందరావుపేట, జూన్ 24( పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలో వందన హై స్కూల్ పై, పసర సిద్ధార్థ హై స్కూళ్ల పై విద్యాశాఖ అధికారి విచారణ విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఏఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్ స్థానిక విద్యాశాఖ అధికారికి బుధవారం విజ్ఞాపన పత్రం అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్ మాట్లాడుతూ గోవిందరావుపేట మండలంలో విచ్చలవిడిగా చెలరేగిపోతున్న సిద్ధార్థ హై స్కూల్, వందన ప్రైవేట్ స్కూళ్ల పై చర్యలు తీసుకోవాలని సిద్ధార్థ హై స్కూల్. మరియు వందన స్కూళ్ల కు సంబంధించి ఫైర్ సేఫ్టీ. అదేవిధంగా ప్లే గ్రౌండ్. ఇరుకుగదులలో. రేకుల షెడ్డులలో , ఇంటర్మీడియట్ అయిపోయిన టీచర్లతో. స్కూల్స్ నడిపిస్తూ నవోదయ. గురుకు ల కోచింగ్ సెంటర్ అని ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతు లు లేకుండా హాస్టల్ నడుపుతూ ఇష్ట రాజ్యాంగ పుస్తకాలు. యూనిఫామ్ స్కూల్ ఫీజులు వసూలు చేస్తూ పేద విద్యార్థుల దగ్గర నుండి లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారని సాగర్ అన్నారు,తక్షణమే సంబంధిత స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని సాగర్ డిమాండ్ చేశారు, లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నాయకులు. అనుముల రాజకుమార్. ప్రవీణ్. నవీన్. వేణు. రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే మహోత్సవం బోనాలు

### జూమ్ మీటింగ్ ద్వారా ఆషాఢమాస బోనాల సమన్వయ సమావేశంలో పాల్గొన్న మంత్రి సురేఖ



**మట్టెవాడ, జూన్ 24 (పీపుల్స్ డైరీ):** తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలు, సాంస్కృతిక సంప్రదాయాలు, జానపద వారసత్వానికి ప్రతీకగా నిలిచిన ఆషాఢ మాస బోనాల ఉత్సవాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతున్నదని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. ప్రస్తుతం లండన్‌లో పర్యటనలో ఉన్న మంత్రి సురేఖ బుధవారం జూమ్ వేదికగా ఎంసిఆర్ హెచ్ఆర్.డిలో నిర్వహించిన బోనాల ఉత్సవాల సమన్వయ సమావేశంలో పాల్గొని ఏర్పాట్లపై మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, ఇతర ఉన్నతాధికారులతో నిర్వహించిన బోనాల ఉత్సవాల సమన్వయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, ఎమ్మెల్సీలు బొగ్గారపు దయానంద్, ఎమ్మెల్యేలు నవీన్ యాదవ్, దానం నాగేందర్, డిజిపి సి.వి.ఆనంద్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, డైరెక్టర్ హనుమంతరావు, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సి.వి.సజ్జనార్, ధార్మిక సలహాదారు గోవింద హరి, ఉన్నతాధికారులు, జీహెచ్ఎంసీ, పోలీసు, విద్యుత్, ఆర్ అండ్ బీ, వాటర్ వర్క్స్, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక, ఆర్టీసీ, మెట్రో, పర్యాటక, సమాచార పౌరసంబంధాల శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిలో బోనాల పండుగకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఈ ఏడాది ఆషాఢ జాతర ఉత్సవాలు జూలై 16 నుంచి ఆగస్టు 13 వరకు హైదరాబాద్, సికింద్రాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల పరిధిలోని దేవాలయాల్లో నిర్వహించే బోనాల ఉత్సవాలకు సౌకర్యాల కల్పన లో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. బోనాల ఉత్సవాలకు శ్రీకారం చుట్టే గోల్కొండ శ్రీ జగదాంబ మహంకాళి దేవాలయంలో జూలై 16న ప్రారంభమ య్యే ఉత్సవాలు ఆగస్టు 13 వరకు అట్టహాసంగా నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. ప్రస్తుతం తాను లండన్ పర్యటనలో వున్నందున ఇక్కడి నుంచే జూమ్ మీటింగ్ ద్వారా అధికారులకు సూచనలివ్వాల్సి వస్తున్నదని అన్నారు. ఉత్సవాల సందర్భంగా నిర్వహించే ఘటోత్సవాలు, బోనాల సమర్పణ, సాక సమర్పణ, తొట్టెల ఊరేగింపులు, పోతురాజుల వీరంగాలు, రంగం కార్యక్రమాలు, గావుపట్టడం, సాగనంపు వంటి సంప్రదాయ కార్యక్రమాలు తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబిస్తాయని సురేఖ అన్నారు. ఈ సంప్రదాయాల పరిరక్షణ కోసం ప్రభుత్వం నిష్టతో కార్యాచరణను అమలు చేస్తున్నదని తెలిపారు. గత కొన్నేళ్లుగా బోనాల ఉత్సవాలకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం గణనీయం గా పెరిగిందన్నారు. ఈ నిధులను ఆలయాల మౌలిక వసతుల మెరుగుదల, భక్తులకు సౌకర్యాల కల్పన, విద్యుత్ దీపాలం కరణలు, పుష్పాలంకరణలు, సీసీ కెమెరాలు, క్యూలైన్లు, తాగునీటి సదుపాయాలు, పారిశుధ్య నిర్వహణ, వైద్య శిబిరాల ఏర్పాట్లకు సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం దేవాదాయ శాఖ, జీహెచ్ఎంసీ, పోలీస్ శాఖ, విద్యుత్ శాఖ, రోడ్లు-భవనాల శాఖ, వాటర్ వర్క్స్, ఆర్టీసీ, రైల్వే, వైద్య ఆరోగ్య శాఖ, అగ్నిమాపక శాఖ, పర్యాటక శాఖ, సమాచార పౌరసంబంధాల శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యంగా భారీ రద్దీ ఉండే దేవాలయాల వద్ద ప్రత్యేక ట్రాఫిక్ ప్రణాళికలు, అదనపు బస్సులు, వైద్య బృందాలు, భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. వృద్ధుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాల న్నారు. గర్భిణులు, బాలింతల కోసం లాక్టేషన్ రూమ్ లను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మీ ఉచిత బస్సు ద్వారా బోనాల ఉత్సవాలు జరిగే ప్రాంతాలకు రాష్ట్రం నలుమూలల నుంచి తాకిడి వుండే పరిస్థితుల నేపథ్యంలో ఈ దిశగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మంత్రి సురేఖ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ని కోరారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దేవాదాయ శాఖపై, దేవాలయాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధతో కోట్లాది రూపాయల నిధులు అందిస్తున్నారని మంత్రి తెలిపారు. ఈ ఏడాది బోనాల ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వం రూ.20 కోట్ల నిధులను కేటాయించినందుకు సీఎంకు మంత్రి కొండా సురేఖ ధన్యవాదాలు తెలిపారు.

# పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నాం

## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాల వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



**గణపురం, జూన్ 24 (పీపుల్స్ డైరీ) :** పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన కంచర్ల శోభ కుమార్ దంపతులు, మైలారం గ్రామానికి చెందిన తంగళ్ల సరోజన నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలకు ఎమ్మెల్యే హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్త ఇంట్లో అడుగుపెట్టిన లబ్ధిదారులను ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరుపేద కుటుంబాల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోందన్నారు. ఇంటి స్థలం లేదా సొంత ఇల్లు లేని అర్హులైన పేదలకు గృహ సౌకర్యం కల్పించడం ద్వారా సామాజిక భద్రతను అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తూనే అభివృద్ధి కార్యక్రమాలను కూడా వేగవంతంగా అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి పేద కుటుంబం గౌరవప్రదమైన జీవనం సాగించేలా సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రయోజనం చేకూరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొంటూ, పేదల సంక్షేమమే ప్రభుత్వ పాలనకు మూలస్తంభమని ఎమ్మెల్యే గండ్ర ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చెల్పూర్ మైలారం గ్రామాల సర్పంచులు కావటి రజిత రవీందర్, భూక్య సమ్మయ్య నాయక్, చెల్పూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి హేమంత్, చెల్పూర్ పిఏసిఎస్ చైర్మన్ గండ్ర సత్యనారాయణ రెడ్డి, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన ఎమ్మెల్యే

**చిట్యాల, జూన్ 24(పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రానికి చెందిన అట్కాపురం సరోజనకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడంతో బుధవారం జరిగిన గృహప్రవేశ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ఇంటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ రావు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. గృహప్రవేశ కార్యక్రమానికి హాజరవ్వడం తనకెంతో ఆనందం కలిగించిందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతిని బట్టి లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా నిధులను జమ చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి చిట్యాల గ్రామ సర్పంచ్ తౌటం లక్ష్మి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ మూకిరాల మధు వంశీకృష్ణ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య జిల్లా కార్యదర్శి చిలుకల రాజకోమురు పంచాయతీ కార్యదర్శి దేవేందర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అల్లకొండ కుమార్ పార్టీ నాయకులు బుర్ర లక్ష్మణ్ గౌడ్ కట్కూరి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి : సీఐ సంతోష్



**ఆత్మకూరు, జూన్ 24 (పీపుల్స్ డైరీ) :** విద్యార్థులు మాదకద్రవ్యాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని, వాటి వల్ల వ్యక్తిగ తంగా, కుటుంబపరంగా, సామాజికంగా తీవ్ర నష్టాలు కలుగుతా యని ఆత్మకూరు సీఐ సంతోష్ సూచించారు. బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో ఆత్మకూరులో పోలీసు సిబ్బందితో కలిసి మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో చైతన్యం కల్పించే ఉద్దేశంతో "సే నో టు డ్రగ్స్" అంశంపై రంగవల్లుల పోటీ నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మొదటి, రెండో బహుమతులను ఎస్‌హెచ్‌వో అందజేశారు. అలాగే పాఠశాలలో నిర్వహించిన వ్యాస రచన పోటీల విజేతలకు కూడా బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సిఐ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపడంతో పాటు చదువులు, వ్యక్తిత్వ వికాసం, కుటుంబ సంబంధాలపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని వివరించారు. మాదకద్ర వ్యాల రవాణా, విక్రయాలు లేదా వినియోగానికి



సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కవిత, అధ్యాపకులు, పోలీసు సిబ్బంది, 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు మాదకద్రవ్యాల వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేసి అవగాహన కార్యక్రమానికి మద్దతు తెలిపారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : ఎస్ఐ నరేష్



**మొగుళ్ళపల్లి, జూన్ 24 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్‌లో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ. వారోత్సవాల సందర్భంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మొగుళ్లపల్లి ఎస్సై ముప్పు సురేష్ విద్యార్థులతో అన్నారు. పాఠశాల విద్యార్థులతో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, వాటి బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్త లు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాల్సిన అవసరం గురించి వివరించారు. ఎస్సై మాట్లాడుతూ. నేను ఒకప్పుడు మీలాగే ప్రభుత్వ బడిలోనే చదువుకున్నానని ఉపాధ్యాయుల బోధనలను విని క్రమశిక్షణను అలవర్చుకొని నేడు మీముందు ఎస్సై గా ఉన్నానని. విద్యార్థులు మీకంటూ కొన్ని ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించే దిశగా ముందుకు సాగాలని అందుకు మీ గురువు ల ప్రోత్సాహం, తల్లిదండ్రుల సహకారం మీ వెన్నంటే ఉంటుందని గుర్తుంచుకోవాలని సూచిస్తూ. విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ మాదకద్రవ్యాల వినియోగించినట్లయితే, వ్యక్తిగత ఆరోగ్యం, కుటుంబం సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్యపై దృష్టి సారించి, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు, ప్రజలకు అవగాహన

**కారేపల్లి, జూన్ 24 (పీపుల్స్ డైరీ) :** విద్యార్థులు తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండడంతో పాటు ఇతరులను కూడా అప్రమత్తం చేయాలని కారేపల్లి ఎస్సై గోపి సూచించారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు కారేపల్లి మండలం పేరుపల్లి గ్రామంలోని పాఠశాలలో మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు అవగాహన కల్పించి, ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటి వినియోగం వ్యక్తి గత జీవితంతో పాటు కుటుంబం, సమాజంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలు, విని యోగంపై ప్రజలు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కోరారు. ముఖ్యంగా జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించడానికి, ఉజ్వల భవిష్యత్తుకు విద్య పునాది అని, చదువుపై దృష్టి పెట్టడం ద్వారా నైపుణ్యాలు పెంపొందడమే కాక, సమాజంలో మంచి గుర్తింపు, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. ఏకాగ్రత, క్రమశిక్షణతో చదవడం విజయానికి మార్గమని సూచించారు.



## మాదకద్రవ్యాలు వద్దు... లక్ష్యాలకు ముద్దు చెప్పండి

**కేసముద్రం, జూన్ 24 (పీపుల్స్ డైరీ) :** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన "మన ఊరు మన బాధ్యత కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ పాల్గొని విద్యార్థులకు గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 9, 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎస్పీ మాట్లాడుతూ, గంజాయి వంటి మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని, ఒక్కసారి అలవాటు పడితే చదువు, ఆరోగ్యం, కుటుంబ జీవితం తీవ్రంగా దెబ్బతింటాయని అన్నారు. విద్యార్థి దశలో లక్ష్యాలపై దృష్టి పెట్టి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గర్వపడేలా మంచి పేరు తీసుకురావాలని, చెడు స్నేహాలు, చెడు అలవాట్లు, మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాలకు వద్దు జీవితానికి ముద్దు" అనే సందేశాన్ని ప్రతి విద్యార్థి ఆచరణలో పెట్టాలని కోరారు. అనంతరం మాదకద్రవ్యాలకు వద్దు" అనే నినాదంతో కూడిన అవగాహన పోస్టర్లను ఎస్పీ ఆవిష్కరించి విద్యార్థులతో కలిసి ప్రదర్శించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రతిజ్ఞ గోడ వద్ద విద్యార్థులందరితో కలిసి ఎస్పీ ప్రతిజ్ఞ చేయించారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని, తోటి విద్యార్థులను చెడు అలవాట్ల బారిన పడకుండా చైతన్యవంతులను చేస్తామని ప్రతిజ్ఞ చేస్తూ వందలాది మంది విద్యార్థులు ప్రతిజ్ఞ గోడపై సంతకాలు చేశారు. యువతలో చైతన్యం పెంపొందించడం ద్వారానే మాదకద్రవ్యాల నిర్మూలన సాధ్యమని ఎస్పీ పేర్కొన్నారు. గంజాయి నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ శాఖ, ఈగల్ దళం చేపడుతున్న కార్యక్రమాలకు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు. గంజాయి సాగు, రవాణా, విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం అందించిన వారికి రూ. 5,000 వరకు నగదు బహుమతి

### విద్యార్థులతో కలిసి గంజాయి వ్యతిరేక ప్రతిజ్ఞ చేసిన జిల్లా ఎస్పీ





అందజేస్తామని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా రహస్యంగా ఉంచుతామని తెలిపారు. గంజాయికి సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్నా 87126 56999 నంబర్‌కు తెలియజేయాలని ప్రజలను కోరారు.

## డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**గోవిందరావుపేట, జూన్ 24 (పీపుల్స్ డైరీ) :** అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకొని"డ్రగ్ రహిత సమాజాన్ని నిర్మించాలని విద్యార్థులకు అవగాహన వీక్--2026"లో భాగంగా గోవిందరావుపేట మండలంలోని పసర పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో బుధవారం డ్రగ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, డీఎస్పీ రవీందర్ సూచనలతో, సీఐ దయాకర్ పర్యవేక్షణలో, పసర ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావం వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. డ్రగ్స్ వ్యతిరేకంగా వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు , ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరచుకోవాలని సూచించారు. సమాజంలో డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం అందించేందుకు 1908 టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులో ఉందని తెలిపారు. స్థానిక పోలీసులకు సందేశం ద్వారా సమాచారం అందించవచ్చని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యత గా ఉంటాయి ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చల్వాయి జిల్లా

### డ్రగ్స్ రహిత సమాజ నిర్మిద్దాం - పోలీసుల అవగాహన సదస్సు



పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులుమల్లారెడ్డి. ఉపాధ్యాయులు వాసుదేవ్ రెడ్డి, అన్నపూర్ణ. చల్వాయి మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కుమార్, యాంటీ డ్రగ్స్ కోఆర్డినేటర్ ఎస్ భవాని, ప్రాజెక్ట్ నగర్. ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాల వార్డెన్ ప్రశాంత్ ఏఎన్ఎం ప్రవళిక, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల వినియోగంతో దుష్పరిణామాలు

### ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి

**ఖమ్మం, జూన్ 24 (పీపుల్స్ డైరీ) :** మాదకద్రవ్యాల వినియోగంతో జీవితంలో దుష్పరిణామాలు ఎదురవుతాయని.. విద్యార్థులు, యువత దురలవాట్లకు దూరంగా ఉండాలని ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి సూచించారు. బుధవారం నగరంలోని ఉమేన్స్ కాలేజ్ విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల ఎదురయ్యే దుష్పరిణామాలు, జీవనంపై చూపే ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి పౌరుడు మాదకద్రవ్యాల నివారణలో భాగాస్వాములై మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, పెయింటింగ్ పోటీలలోని విజేతలకు టౌన్ ఏసీపీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ మోహన్ బాబు, కాలేజ్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సర్ పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి

**జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటి సర్వే నిర్వహణ - డూప్లికేట్ ఓటర్ల గుర్తింపునకు ఈఆర్‌వో నెట్ ద్వారా ప్రత్యేక పరిశీలన**

**ఖమ్మం, జూన్ 24 (పీపుల్స్ డైరీ) :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై మీడియా ద్వారా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కోరారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి జిల్లా కలెక్టర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ... ఖమ్మం జిల్లాలో ఎస్ఐఆర్ కార్యక్రమానికి సంబంధించిన ముందస్తు ఏర్పాట్లు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు. బూత్ లెవల్ అధికారులకు (బీఎల్‌వోలు) శిక్షణలు నిర్వహించడంతో పాటు అవసరమైన పత్రాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. జూన్ 25, 2026 నుంచి జూలై 24, 2026 వరకు బీఎల్‌వోలు ఇంటింటి సర్వే నిర్వహించి ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారంలు రెండు అందజేస్తారని తెలిపారు. ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారం నింపి తిరిగి ఒక ఫారం బీఎల్‌వోలకు అందజేయాలని సూచించారు. ప్రతి ఇంటిని బీఎల్‌వోలు మూడు సార్లు సందర్శిస్తారని తెలిపారు. ఎస్ఐఆర్ కార్యక్రమంపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు మీడియా ప్రతినిధులు సహకరించాలని కోరారు. ఓటర్లు ఇంటి వద్ద అందుబాటులో ఉండి వివరాలను సక్రమంగా అందించాలని విజ్ఞప్తి చేశారు. బీఎల్‌వోలు, బీఎల్ఏలు ఓటర్లకు ఫారాలు నింపడంలో సహాయపడతారని, ఇంటింటి సర్వే సమయంలో బీఎల్ఏలు బీఎల్‌వోలతో కలిసి వెళ్లవచ్చని తెలిపారు. బీఎల్‌వోలకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు అందించగా, బీఎల్ఏలు తమ రాజకీయ పార్టీలు జారీ చేసిన గుర్తింపు కార్డులను కలిగి ఉండాలని సూచించారు. విదేశాల్లో, ఇతర నగరాల్లో ఉద్యోగాలు చేస్తున్న వారు, సైన్యంలో విధులు నిర్వహిస్తున్న ఓటర్లు ఆన్‌లైన్ ద్వారా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించవచ్చని, లేదా వారి కుటుంబ సభ్యులు సంబంధిత బీఎల్‌వోకు వివరాలు అందించవచ్చని తెలిపారు. జూలై 31న ముసాయిదా ఎస్ఐఆర్ ఓటరు జాబితా విడుదల చేస్తామని, ఓటరు పేరు లేకపోవడం లేదా ఇతర అభ్యంతరాలపై ఆగస్టు 30, 2026 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. అందిన అన్ని అభ్యంతరాలను సెప్టెంబర్ 28, 2026 నాటికి పరిష్కరించి అక్టోబర్ 1, 2026న తుది ఓటరు జాబితా ప్రచురిస్తామని వెల్లడించారు. ఎన్యూమరేషన్ ఫారాలు ఎలా నింపాలో వివరించే ట్యుటోరియల్ వీడియోలను సిద్ధం చేశామని, ఫారాలతో పాటు వివరణాత్మక కరపత్రాలను కూడా అందజేస్తామని తెలిపారు. మ్యాపింగ్ పూర్తయిన ఓటర్లు కూడా తప్పని సరిగా ఎన్యూమరేషన్ ఫారం సమర్పించాలని స్పష్టం చేశారు. మ్యాపింగ్ అనేది కేవలం ప్రీ-ఎస్ఐఆర్ ప్రక్రియ మాత్రమేనని, ఎన్యూమరేషన్ ఫారం పూర్తి చేయడానికే అది ఉపయోగమని, అది ఫారానికి ప్రత్యామ్నాయం కాదని అన్నారు. 2002 ఎస్ఐఆర్ జాబితాలో దేశంలోని ఎక్కడైనా ఓటు నమోదై ఉన్నట్లయితే ఆ వివరాలను ప్రస్తుతం ఇవ్వవచ్చని తెలిపారు. ముఖ్యంగా వివాహానంతరం ఇతర ప్రాంతాలకు వెళ్లిన మహిళలకు ఈ అవకాశం ఉపయోగపడుతుందని అన్నారు. 2002 ఎస్ఐఆర్ ఓటు ఆధారంగా ఆరుగురు కుటుంబ సభ్యులను అనుసంధానం చేయవచ్చని వివరించారు. డూప్లికేట్ ఓటర్లను గుర్తించే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఒకే పేరు, ఇంటి పేరు, తండ్రి పేరు వంటి వివరాలతో ఉన్న డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీలను గుర్తించి, బీఎల్‌వోలు క్షేత్ర స్థాయిలో విచారణ నిర్వహించిన అనంతరం తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎస్ఐఆర్ కార్యక్రమంపై రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తూ తాజా సమాచారం అందిస్తున్నామని అన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి సందేహానికి సమాధానం ఇవ్వబడుతుందని తెలిపారు. స్వాతంత్ర్యం అనంతరం దేశంలో ఇది ఎనిమిదవ ఎస్ఐఆర్ కార్యక్రమమని, మరణించిన వారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి పేర్లను తొలగించి ఓటరు జాబితాను క్లియర్ గా ఉంచేందుకు ఎస్ఐఆర్ ఉపయోగపడుతుందని వివరించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి వివక్ష ఉండదని, అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తప్పిపోకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారం సమర్పించని వారి పేర్లు ముసాయిదా ఓటరు జాబితాలో ఉండవని స్పష్టంచేశారు. ఫారం సమర్పించిన ఓటరు పేరును నిబంధనల ప్రకారం తొలగించబోమని వెల్లడించారు. అనంతరం ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి వివిధ మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు జిల్లా



కలెక్టర్ దివాకర టిఎస్ సమగ్రంగా సమాధానాలు ఇచ్చి వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ అన్సారీ, సంబంధిత అధికారులు, మీడియా ప్రతినిధులు, తదితరులున్నారు.

# సర్ విజయవంతానికి రాజకీయ పార్టీలు సహకరించాలి

**రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో కీలక సూచనలు చేసిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, జూన్ 24 (పీపుల్స్ డైరీ) :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కోరారు. కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ... ఎస్ఐఆర్ కార్యక్రమంలో రానున్న 30 రోజులలో ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాలు అందజేసి, వాటిని తిరిగి స్వీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియ చేపడుతున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల్లో టామ్ టామ్ నిర్వహించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటర్లు ఇంటి వద్ద అందుబాటులో ఉండి తమ వివరాలను సక్రమంగా అందించాలని కోరారు. అన్‌మ్యాప్డ్ ఓటర్లు నిర్దేశించిన 11 ధృవ పత్రాల్లో ఏదో ఒకటి సమర్పించాలని తెలిపారు. జిల్లాలో గుర్తించిన ఎక్కువ శాతం అనామలీలను ఇప్పటికే పరిష్కరించినట్లు తెలిపారు. అవసరమైన పత్రాలు సమర్పించిన వారికి తక్కువ సమయంలోనే దరఖాస్తుల పరిష్కారం చేయనున్నట్లు అన్నారు. రాజకీయ పార్టీలు తమ బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ) వివరాలను వెంటనే అందజేయాలని సూచించారు. ప్రతి అర్హమైన ఓటరు ఓటు హక్కు కొనసాగేందుకు రాజకీయ పార్టీలు ఎన్నికల యంత్రాంగానికి సహకరించాలని కోరారు. ప్రతి బీఎల్ఏ తమ రాజకీయ పార్టీ జారీ చేసిన గుర్తింపు కార్డు కలిగి ఉండాలని స్పష్టం చేశారు. ముసాయిదా ఓటరు జాబితాలో ఎవరి పేరు లేకపోయినా తప్పనిసరిగా అభ్యంతరం నమోదు చేయాలని, అభ్యంతరం నమోదు చేయకపోతే ఓటు హక్కు కోల్పోయే



అవకాశం ఉంటుందని తెలిపారు. ఎస్ఐఆర్ కార్యక్రమం కోసం జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని, ప్రజల సహకారం అత్యంత అవసరమని అన్నారు. బీఎల్‌వోలు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేసి సమస్యలు, సందేహాలను వెంటనే ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అవసరమైన చోట్ల బీఎల్‌వోలకు సహాయక సిబ్బందిని కూడా నియమించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డిటి అన్సారీ, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ.గోపాల్ రావు, బిజెపి పార్టీ ప్రతినిధులు వి.రాజేష్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు బెల్లం వేణుగోపాల్, బి. జస్వంత్, లింగనబోయిన సతీష్ బాబు, మంకన రమేష్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పి. నర్సింహారావు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు టిఆర్ కృష్ణ ప్రసాద్, సిపిఐ ఎం పార్టీ ప్రతినిధులు ఎస్. నవీన్ రెడ్డి, అధికారులు, తదితరులున్నారు.

# పాఠశాలలో నెమలిని రక్షించిన సిబ్బంది, విద్యార్థులు

## ఎంఈఓ అభినందనలు

**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం), జూన్ 24 (పీపుల్స్ డైరీ) :** స్థానిక ఎంపీపీఎస్ పాఠశాలలో ఉదయం 8:30 గంటల ప్రాంతంలో ఒక నెమలి అకస్మాత్తుగా పాఠశాల ఆవరణలోకి వచ్చింది. దానిని కుక్కలు వెంటాడటంతో పాఠశాల స్కావెంజర్ విద్యార్థులు సమయస్ఫూర్తితో స్పందించి నెమలిని సురక్షితంగా పట్టుకొని వంటగదిలో భద్రపరిచారు. ఈ విషయాన్ని తక్షణమే మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) ఉమాశంకర్ కి తెలియజేయగా వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించి నెమలిని అప్పగించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఉమాశంకర్ మాట్లాడుతూ. పర్యావరణ సమతుల్యతకు వన్యప్రాణులు ఎంతో కీలకమని వాటిని సంరక్షించడం మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రమాదంలో ఉన్న జాతీయ పక్షిని కాపాడి జీవకారుణ్యాన్ని చాటుకున్న విద్యార్థులను పాఠశాల సిబ్బందిని ఆయన అభినందించారు. సమాచారం అందుకుని పాఠశాలకు చేరుకున్న అటవీ శాఖ అధికారులు



నెమలిని స్వాధీనం చేసుకున్నారు. కుక్కల బారి నుండి నెమలిని రక్షించి తక్షణమే సమాచారం అందించిన విద్యార్థుల సామాజిక బాధ్యతను పాఠశాల సిబ్బంది సమయస్ఫూర్తిని అటవీ అధికారులు జూలూరు పాడు ఎఫ్ ఎస్ ఓ గుగులోత్ తారాసింగ్ ఇల్లందు బీట్ ఆఫీసర్ బాలకృష్ణ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జాన్ దేవదత్తం, పాఠశాల ఉపాధ్యాయులు ఆంగోత్ రమేష్, స్వరూప, కృష్ణ వేణి, సుశీల, సి ఆర్ పి శేఖర్, సుమలత తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపనలు చేసిన డిప్యూటీ సీఎం

**బోనకల్, జూన్ 24 (పీపుల్స్ డైరీ) :** బుధవారం మధిర నియోజకవర్గం బోనకల్ మండలంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం బోనకల్ మండలం చిరునోముల గ్రామంలో చిరునోముల నుండి వత్సవాయి ఆర్ అండ్ బి రోడ్ వరకు రూ. 320 లక్షల వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్, ముష్టికుంట గ్రామంలో ముష్టికుంట ఎస్సి కాలనీలో రూ. 73 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్, డ్రెయిన్ల నిర్మాణ పనులకు, ముష్టికుంట నుండి నాగులవంచ-చొప్పకట్లపాలెం పీఆర్ రోడ్ వరకు రూ.475 లక్షల వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్ నిర్మాణ పనులకు, ముష్టికుంట నుండి గార్లపాడు వరకు రూ. 550 లక్షల వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్ నిర్మాణ పనులకు, బోనకల్ ఆర్ అండ్ బి రోడ్ నుండి చిరునోముల వరకు రూ.330 లక్షల వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్ నిర్మాణ పనులకు శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ... మధిర ప్రాంతంలో అన్ని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధే లక్ష్యంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గ్రామ, పట్టణాల అభివృద్ధి ప్రభుత్వానికి ప్రాధాన్యమని, ప్రతి గ్రామానికి మెరుగైన రహదారులు, మౌలిక సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో




రహదారి సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారా ప్రజలకు సులభ రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యమని తెలిపారు. బుధవారం చేపట్టిన గ్రామీణ రహదారి పనులకు సుమారు రూ.17 కోట్ల 48 లక్షలు పైగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ పనులు పూర్తయిన తర్వాత రైతులు, విద్యార్థులు, సాధారణ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ ఎస్ఈ యాకూబ్, పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, మిషన్ భగీరథ ఈఈ వాణిశ్రీ, డిపిఓ రాంబాబు, మండల తహసీల్దార్, ఎంపిడిఓ, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పోతురెడ్డిపల్లిలో ప్రీ ప్రైమరీ పాఠశాల ప్రారంభం

**చిన్నారుల చదువులకు నూతన శ్రీకారం - ఆటపాటలతో కూడిన తరగతి గదులు**



**పినపాక, జూన్ 24,(పీపుల్స్ డైరీ) :** పినపాక మండలం పోతురెడ్డిపల్లి గ్రామంలో ప్రీ ప్రైమరీ పాఠశాలను ఘనంగా ప్రారంభించారు. పల్లె పిల్లలకు చిన్న వయసు నుంచే నాణ్యమైన విద్య అందించే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ ప్రీ ప్రైమరీ సెక్షన్‌ను స్థానిక సర్పంచ్ చందర్ రావు, ఉప సర్పంచ్, ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారి కొమరం నాగయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కొత్తగా నిర్మించిన తరగతి గదులు రంగురంగుల చిత్రాలతో, ఆటపాటలకు అనువైన సామగ్రితో ఆకర్షణీయంగా తీర్చిద్దారు. చిన్నారులు సురక్షితంగా, ఆనందంగా చదువుకునేందుకు మరుగుదొడ్లు, తాగునీరు, ఆట స్థలం వంటి సౌకర్యాలు కల్పించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడిన అధికారులు "3 నుంచి 5 సంవత్సరాల వయసు పిల్లలకు ఆట ద్వారా నేర్చుకునే పద్ధతిలో విద్య బోధిస్తాం. ప్రీ ప్రైమరీ చదువు వల్ల పిల్లల మానసిక, శారీరక వికాసం పెరుగుతుంది. తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పకుండా ఈ పాఠశాలకు పంపాలి" అని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు, ఆయాలు, అంగన్‌వాడీ టీచర్లు చిన్నారులకు పూలతో స్వాగతం పలికి తీపి పంచారు. చిన్నారులు పాటలు పాడి, డ్యాన్స్ చేసి అందరినీ అలరించారు. గ్రామస్తులు, తల్లిదండ్రులు హాజరై హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రీ ప్రైమరీ పాఠశాలతో పోతురెడ్డిపల్లి గ్రామ పిల్లల విద్యకు కొత్త శోభ వచ్చిందని గ్రామస్తులు అన్నారు. ఈ కార్యక్రమం లో మండల విద్యాధికారి కొమరం నాగయ్య, సర్పంచ్ చందర్ రావు, ఉప సర్పంచ్, అంగన్వాడీ టీచర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల ఉక్కుపాదం

## వ్యవస్థీకృత నేరాలకు పాల్పడే ఇసుక మాఫియాపై కఠిన చర్యలు... క్రిమినల్ కేసులు

**ఖమ్మం, జూన్ 24 (పీపుల్స్ డైరీ) :** ఆర్థిక ప్రయోజనాల కోసం ప్రభుత్వానికి చెందిన సహజ వనరులైన ఇసుకను అక్రమంగా తరలిస్తూ... ప్రభుత్వ ఆదాయానికి భారీ నష్టం కలిగిస్తూ.. వ్యవస్థీకృత కార్యకలాపాలను కొనసాగిస్తున్న ఇసుక మాఫియాపై రఘునాథ పాలెం పోలీసులు కఠిన చర్యలు చెప్పటారు. రఘునాథ పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం నిర్వహించిన వాహన తనిఖీలలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం అంబారుపేట రీచ్ నుండి ఎటువంటి ప్రభుత్వ అనుమతులు, మైనింగ్ పర్మిట్లు, ట్రాన్స్‌పోర్ట్ చలానాలు, ఈ-వే బిల్లులు లేకుండా సుమారు 112 టన్నుల ఇసుకను మూడు లారీల్లో అక్రమంగా తరలిస్తున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు. ఈ కేసులో నందిగామ, అన్నసాగర్ కు చెందిన పాముల పటి, గోపాల్ కృష్ణ , ఉమ్మినేని గోపి, బండ్ల కృష్ణ, దాసరి రామకృష్ణ, బండ్ల రామకృష్ణ అలాగే లారీ డ్రైవర్, యజమానిపై కఠిన చర్యలు తీసుకునీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇసుక రవాణాకు ఉపయోగించిన మూడు లారీలు ఎస్కార్ట్ వాహనంగా వినియోగించిన కారు, విక్రయాల కోసం ఉపయోగిస్తున్న వాహనాలని స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో నిందితులు ఆంధ్రప్రదేశ్‌లో తక్కువ ధరకు ఇసుకను కొనుగోలు చేసి, ఖమ్మం, తెలంగాణలోని ఇతర ప్రాంతాల్లో అధిక ధరలకు విక్రయించి అక్రమ లాభాలు పొందుతున్నట్లు అంగీకరించారు. ఈ సందర్భంగా నిందితుల నేర చరిత్రను పరిశీలించగా, పాములపాటి గోపాల్ కృష్ణ పై మొత్తం 12 క్రిమినల్ కేసులు తెలంగాణ, ఆంధ్రా ప్రాంతాల్లో నమోదై ఉండగా, వాటిలో పలు కేసుల్లో శిక్షలు కూడా విధించబడ్డాయి. దాసరి కృష్ణ పై నమోదైన ఈ కేసుతో కలిపి మొత్తం 4 కేసులు ఆంధ్రప్రదేశ్ నమోదైనట్లు దర్యాప్తులో వెల్లడైంది. గతంలో




కూడా అక్రమ ఇసుక రవాణా, దొంగతనం, మోసం వంటి నేరాల్లో వీరు ప్రమేయం ఉన్నట్లు గుర్తించారు. అలవాటుగా నేరాలకు పాల్పడుతున్న ఇటువంటి వ్యక్తులపై హిస్టరీ షీట్లు ప్రారంభించడం, నిరంతర నిఘా ఏర్పాటు చేయడం, అవసరమైతే రౌడీ షీట్లు తెరవడం వంటి కఠిన చర్యలు చేపట్టబడతాయి.

## రఘునాథపాలెం పోలీసుల కఠిన హెచ్చరిక...

అక్రమ ఇసుక తవ్వకం, రవాణా, నిల్వ, కొనుగోలు లేదా విక్రయాలలో పాల్గొనే వ్యక్తులు, వాహన యజమానులు, డ్రైవర్లు, సహకరించే మధ్యవర్తులు ఎవరైనా సరే చట్టం ముందు తప్పించుకోలేరు. ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే, పర్యావరణాన్ని దెబ్బతీసే ఇటువంటి కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదు. ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేయడమే కాకుండా, వాహనాలను స్వాధీనం చేసుకోవడం, హిస్టరీ షీట్లు తెరవడం, పునరావృత నేరస్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం వంటి చర్యలు కచ్చితంగా అమలు చేయబడతాయి. ప్రజలు కూడా అక్రమ ఇసుక రవాణా లేదా వ్యాపారం గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేసి చట్ట పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఖమ్మం పోలీసులు విజ్ఞప్తి చేశారు. చట్టాన్ని ధిక్కరించే వారికి కఠిన శిక్షలు తప్పవు. అక్రమ ఇసుక రవాణా ఏ రూపంలోనైనా సహించబడదు.

# ఆయిల్ పామ్ సాగుతో రైతులకు స్థిరమైన ఆదాయం

## అంజనాపురంలో నిర్మాణంలో ఉన్న గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనుల పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, జూన్ 24 (పీపుల్స్ డైరీ) :** జిల్లాలో రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని, అందులో భాగంగా అంజనాపురంలో నిర్మాణంలో ఉన్న గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. బుధవారం వైరా నియోజకవర్గం కొణిజర్ల మండలం అంజనాపురం గ్రామంలో నిర్మాణంలో ఉన్న గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ సందర్శించి, నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఫ్యాక్టరీ నిర్మాణం, మౌలిక వసతులు, నిర్మాణ పనులు, యంత్రాల ఏర్పాట్లపై సంబంధిత ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ... వ్యవసాయ రంగంలో విశేష అనుభవం కలిగిన గోద్రెజ్ సంస్థ ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడం రైతాంగానికి ఎంతో ప్రయోజనకరమని అన్నారు. ఫ్యాక్టరీతో పాటు ఆధునిక రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు చేపట్టారని తెలిపారు. దీంతో రైతులు ఆయిల్ పామ్ సాగుకు



సంబంధించిన సాంకేతిక అంశాలు, సందేహాలు, సమస్యలకు నిపుణుల సలహాలు పొందే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రస్తుత వ్యవసాయ పరిస్థితుల్లో వాతావరణ మార్పులు, అకాల వర్షాలు, ఎండల తీవ్రత వంటి సవాళ్లను తట్టుకుని నిలబడగలిగే పంటల్లో ఆయిల్ పామ్ ముఖ్యమైందని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ తోటలలో ప్రారంభ మూడు సంవత్సరాల వరకు మిర్చి, మొక్కజొన్న, వరి వంటి అంతర పంటలను సాగు చేయడం ద్వారా రైతులు అదనపు ఆదాయాన్ని పొందవచ్చని వివరించారు. సాంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా మార్కెట్‌లో స్థిరమైన డిమాండ్ కలిగిన లాభదాయక పంటల వైపు రైతులు దృష్టి సారించాలని ఆయన సూచించారు. తక్కువ నిర్వహణ ఖర్చుతో దీర్ఘకాలికంగా మంచి ఆదాయం అందించే పంటగా ఆయిల్ పామ్ నిలుస్తోందని, జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం క్రమంగా పెరుగుతోందని తెలిపారు. గోద్రెజ్ ఫ్యాక్టరీ పూర్తిస్థాయిలో ప్రారంభమైతే రైతులు పండించిన ఆయిల్ పామ్ గెలలను సమీపంలోనే విక్రయించే అవకాశం లభిస్తుందని, రవాణా వ్యయాలు తగ్గడంతో పాటు రైతులకు మరింత లాభం చేకూరుతుందని చెప్పారు. ఫ్యాక్టరీ వద్దకు అవసరమైన రహదారులు, విద్యుత్ సబ్‌స్టేషన్, ఇతర మౌలిక సదుపాయాలు సకాలంలో అందుబాటులోకి వచ్చేలా జిల్లా యంత్రాంగం చర్యలు చేపడుతుందని తెలిపారు. గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ జిల్లాలో వ్యవసాయ ఆధారిత పారిశ్రామికాభివృద్ధికి నాంది పలుకుతుందని, జిల్లా రైతాంగానికి ఉపాధి, ఆదాయ వృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఫ్యాక్టరీ నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యేలా జిల్లా పరిపాలన తరపున అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంట కొణిజర్ల తహసీల్దార్ అరుణ, ప్రాజెక్ట్ డీజీఎం, గ్రామ సర్పంచ్, సంబంధిత శాఖల అధికారులు, కంపెనీ ప్రతినిధులు తదితరులున్నారు.



## ఘనంగా గట్టమ్మ తల్లి పునః ప్రతిష్ఠ

**చిట్యాల, జూన్ 24 (పీపుల్స్ డైరీ) :** టేకుమట్ల మండలంలోని ఆశీరెడ్డిపల్లి గ్రామంలోని ప్రధాన కూడలి నందు ఉన్న గట్టమ్మ తల్లి శిథిలావస్థలో ఉండగా స్పందించిన గ్రామ సర్పంచ్ జక్కుల కుమారస్వామి ఆధ్వర్యంలో బుధవారం గట్టమ్మ తల్లి పునః ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మారం రాంచంద్రా రెడ్డి మాజీ సర్పంచ్ లు మారం రాం రెడ్డి మోతె రాజమౌళి మాజీ ఉప సర్పంచ్ గజ్జి శ్రీనివాస్ ఎమ్మార్పీఎస్ టీఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ వార్డ్ సభ్యులు వేశాల కృష్ణ ఎలుకటి ఎల్లయ్య ఉడుత సుగుణ మైస సదానందం చిలుక లక్ష్మి మోతె అశ్విని గ్రామస్తులు జెట్టి చంద్రయ్య జెట్టి మహేందర్ మేడిపెల్లి కుమారస్వామి గజ్జి రాజయ్య ఇప్పకాయల శ్రీనివాస్ పూరెళ్ల సాయిలు బండారి ఓదేలు మారం ధర్మా రెడ్డి ఎలుకటి జంపయ్య ఎలుకటి సమ్మయ్య మేర్గు సదానందం ఎలుకటి సమ్మయ్య బండారి ఐలయ్య బండారి ఓదెల మల్లు పెద్దవేన మధునయ్య ఎలుకటి కుమార్ బండారి మధునయ్య ఎలుకటి సారయ్య చిలుక రమేష్ మెడిపెల్లి మొగిలి మెడిపెల్లి రవీందర్ ఇచ్చాంతులు కృష్ణ,జక్కుల మధునయ్య జక్కుల రవీందర్ నస్పూరి అనిల్ బండారి కృష్ణ కుమార్ నస్పూరి మల్లయ్య నడిగోటి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## చరవాణిని బాధితునికి అప్పగింత



**మొగుళ్లపల్లి, జూన్ 24 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో. ఒకరు తన చరవాణి పోయిందంటూ మొగుళ్ళపల్లి ఎస్సై ముప్పు సురేష్ కు ఫిర్యాదు చేయగా. ఎస్సై ఆదేశాలతో సిఈఐ ఆర్ పోర్టల్ ఆపరేటర్ జ్యోతి పోయిన చరవానిని గుర్తించారు. ఘటనకు సంబంధించి మొగుళ్ళపల్లి ఎస్సై సురేష్ అందించిన సమాచారం మేరకు. మొగుళ్లపల్లి మండలంలోని. పిడిసిల్ల గ్రామానికి చెందిన. కట్కూరి సునీల్ రెడ్డి, 42 వేల విలువగల చరవాణి పోగొట్టుకున్నట్లు ఫిర్యాదు చేయగా, మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్‌లో సీఈఐఆర్ (జజు×=) పోర్టల్ ద్వారా నమోదు చేసి ట్రేస్ చేయడం జరిగిందని. అనంతరం చరవాణిని గుర్తించి స్వాధీనం చేసుకుని బాధితుడికి అప్పగించారు. ఈ చరవాణి, రికవరీని మొగుళ్లపల్లి ఎస్ఐ ముప్పు సురేష్ పర్యవేక్షణలో ఆపరేటర్ ఎ.జ్యోతి విజయవంతంగా నిర్వహించారు. ప్రజలు తమ చరవాణి పోగొట్టుకున్న వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని పోలీసులు సూచించారు.

## అక్రమంగా ఇసుక తరలింపు



**చిట్యాల, జూన్ 24 (పీపుల్స్ డైరీ) :** టేకుమట్ల మండలంలోని కలికోట గ్రామపంచాయతీ ఇసుక క్వారీ కి మాత్రమే పర్మిషన్ ఉంది కానీ చలివాగు ప్రవాహిత ప్రాంతాలైన వెలిశాల బుర్నపల్లి ఆసిరెడ్డిపల్లి రాఘవరెడ్డి పేట గ్రామాలను ఆనుకొని ఉన్న చలివాగులో ఇష్టానుసారంగా విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి పర్మిషన్ లేకుండా ఇసుక దందా కొనసాగుతుందని తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం టేకుమట్ల మండల కేంద్రంలో నాయకులతో కలిసి మాట్లాడుతూ ఒక లోడ్ కు ట్రాక్టర్ పర్మిషన్ ఉంటే అదే యజమాని విచ్చలవిడిగా పదుల సంఖ్యలో ఇసుక లోడ్లను తరలిస్తున్నారని ఆరోపించారు.

# మాదిగలు అన్ని రంగాల్లో రాణించాలి

## ఎమ్మార్పీఎస్. ఎంఎస్పి భూపాలపల్లి జిల్లా ఇంచార్జి మడిపల్లి శ్యాంబాబు మాదిగ



**మొగుళ్ళపల్లి జూన్ 24 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలో ఎంఆర్‌పిఎస్, మండల ఇన్చార్జి దోర్నాల రాజేందర్ మాదిగ ఆధ్వర్యంలో. గో టు విలేజ్ కార్యక్రమం నిర్వహించగా మాదిగ ప్రజలు అన్ని రంగాల్లో రాణించాలని ఎమ్మార్పీఎస్ ఎం పి ఎస్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ మడిపల్లి శ్యాంబాబు మాదిగ అన్నారు. అయన మాట్లాడుతూ. తరతరాలుగా విద్యాపరంగా, సామాజికంగా, సాంస్కృతికంగా, ఆర్థికంగా తీవ్రంగా వెనకబాటుతనానికి గురైన మాదిగ ప్రజలు విజ్ఞానం, నైపుణ్యం, సృజనాత్మకతలను ఆయుధాలుగా చేసుకొని అన్ని రంగాల్లో ఎదగడానికి నడుం బిగించాలని అన్నారు. మూడు దశాబ్దాల పాటు రాజీ లేని పోరాటం చేసి ' పద్మశ్రీ ' మందకృష్ణ మాదిగ, మాదిగ జాతికి ఎస్సీ వర్గీకరణను సాధించి పెట్టాడని. ఎస్సీ వర్గీకరణ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు అందుతున్న 9 శాతం రిజర్వేషన్లను సంపూర్ణంగా సద్వినియోగం చేసుకొని విద్యా , ఉద్యోగాలలో రాణించాలని అన్నారు. మాదిగల్లో అక్షరాస్యత తక్కువగా ఉన్నందున ఇకపై ఎవరు చదువులకు దూరం కావద్దని అన్ని మార్గాలను ఉపయోగించుకొని ప్రాథమిక విద్యా, మాధ్యమిక విద్య, ఉన్నత విద్యలో ముందుకు సాగాలని అన్నారు. వివిధ కారణాలవల్ల చదువులకు దూరమైన విద్యార్థిని విద్యార్థులు తక్షణమే బడి బాట పట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలు విద్యా, ఉద్యోగ ,సామాజిక ,ఆర్థిక, వ్యాపార, రాజకీయ మొదలగు రంగాల్లో ప్రథమ స్థాయిలోకి చేరుకోవడానికి ఇప్పటినుండి తీవ్రంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు అంతడ్పుల సారంగపాణి మాదిగ, జీడి సంపత్ మాదిగ, మనోజ్ మాదిగ. పాల్గొన్నారు.


# రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

## తాసిల్దార్ కార్యాలయం ఎదుట రైతు సంఘం ధర్నా

**గోవిందరావుపేట, జూన్ 24 (పీపుల్స్ డైరీ) :** రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం గోవిందరావుపేట తాసిల్దార్ కార్యాలయం ముందు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి




ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు బుధవారం ధర్నా నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా వర్షాకాలం సీజన్ లో యూరియా డిఎపి ఎరువుల మందులు దొరకక రైతులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని, కేంద్ర ప్రభుత్వం ఎరువుల ధరలు పెంచి రైతులను మోసం చేసిందని, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చేసిన కేంద్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించడం విఫలమైందని, రాష్ట్ర ప్రభుత్వం రెండు ఎకరాలకే రైతు భరోసా వేస్తానని మోసం చేసిందని, రైతులకు డిస్కౌంట్ అమలు చేస్తానని స్మాట్ మీటర్ల పెట్టడం కోసం ప్రయత్నిస్తుందని, యూరియా యాప్ రద్దు చేయాలని, భవిష్యత్తులో రైతులకు ఉచిత విద్యుత్ సాధ్యం కాదనే విధంగా ప్రభుత్వాలు చెప్పకనే చెబుతున్నాయని, వారు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కు అందజేయడం జరిగింది, అనంతరం వెంకటరెడ్డి మాట్లాడుతూ రైతులకు ఫైనాన్స్ ప్రకారం బ్యాంకులు రుణాలు ఇవ్వాలని సాదా బైనమా కోసం దరఖాస్తులు పెట్టుకున్న వేలాది మంది రైతులకు పట్టాలు ఇవ్వాలని, రావుల రైతులకు గుర్తింపు కార్డు ఇవ్వాలని, ఓటు రైతుల భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు, ధర్నా కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు గుండు రామస్వామి, తీగల ఆగి రెడ్డి, కాప కోటేశ్వరరావు, గొర్ల శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పొదిళ్ల చిట్టిబాబు, సోలిపురం రాజు, కందుల రాజేశ్వరి, ఎల్ హెచ్ పి మండల పార్టీ నాయకులు లాకావత్ నరసింహ తదితరులు పాల్గొన్నారు,



## ఉద్యోగ విరమణ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర

**గణపురం, జున్ 24 (పీపుల్స్ డైరీ) :** గణపురం మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దూలం కుమారస్వామి ఉద్యోగ విరమణ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉద్యోగ విరమణ సహజ ప్రక్రియేనని, సేవాభావంతో పనిచేసిన వారు సమాజంలో చిరస్థాయిగా నిలుస్తారని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం విశిష్ట సేవలందించిన కుమారస్వామిని అభినందించి, దంపతులను శాలువాతో సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఉద్యోగ విరమణ అనంతరం కూడా ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఐదో రోజూ కొనసాగిన కేటీపీపీ ఉద్యోగుల నిరసనలు




**గణపురం, జూన్ 24 (పీపుల్స్ డైరీ) :** వైటీపీఎస్‌లో బొగ్గు, బూడిద విభాగాల నిర్వహణను రూ.235 కోట్ల వ్యయంతో ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు చేపట్టిన టెండర్ ప్రక్రియను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేటీపీపీ టీజీపీఈజేఏసీ ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యోగులు బుధవారం ఐదో రోజు నిరసన కార్యక్రమాన్ని కొనసాగించారు. ప్రధాన గేటు ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని యూనియన్ల ఇంజినీర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని మాట్లాడారు. బొగ్గు, బూడిద విభాగాల ప్రైవేటీకరణ వల్ల సంస్థ ప్రయోజనాలు దెబ్బతినడంతో పాటు ఉద్యోగుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజారంగ విద్యుత్ సంస్థల బలోపేతానికి విరుద్ధంగా ఈ నిర్ణయం ఉందని విమర్శించారు. టెండర్ ప్రక్రియను వెంటనే రద్దు చేయాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా భారీ స్థాయిలో ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు. వైటీపీఎస్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా టీజీజెన్కో, ట్రాన్స్కోతో పాటు రాష్ట్రంలోని విద్యుత్ పంపిణీ సంస్థల కార్యాలయాలు, ఉత్పత్తి కేంద్రాల్లో నిరసనలు కొనసాగుతున్నాయని తెలిపారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్



**మొగుళ్ళపల్లి జూన్ 24 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మంజూరైన 32 లక్షల నిధులతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం పనులను జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ రవీందర్ బుధవారం టెంకాయ కొట్టి ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ. మొగుళ్లపల్లి గ్రామాన్ని గత ప్రభుత్వం అభివృద్ధికి ఆమడ దూరాన ఉంచిందని భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో మొగుళ్లపల్లి గ్రామాన్ని ఇచ్చిన మాట ప్రకారం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తామని సర్పంచ్ అన్నారు. రాష్ట్రంలో రెండు సంవత్సరాల ప్రజాపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారాధ్యంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి ప్రజల మన్ననలు పొందుతున్నారని, ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు నిత్యం ప్రజల మధ్య ఉంటున్న ఏకైక నాయకుడు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, అని గ్రామంలో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం 32 లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం పనులను ప్రారంభించడం ఆనందంగా ఉందని సర్పంచ్ చాట్ల విజయ రవీందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల ఏఎంసి వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ, ఉపసర్పంచ్ ఎర్రబెల్లి హిమబిందు కోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి దాస్యం నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు క్యాతరాజు రమేష్, మంగళపల్లి శ్రీనివాస్, పెంతల మధుకర్, వడిదల బాబురావు, బండారి రామస్వామి, వార్డు సభ్యులు. చిలుకమారి శ్రీనివాస్, అర్షం మహేష్, దుమ్మటి రమ రవి, బండారి కుమార్, తిప్పారావు మమత రాజు, తిప్పారపు బుచ్చక్క బుచ్చయ్య , నాయకులు, పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవే యాజమాన్యం రైతులకు న్యాయం చేయాలి



**ఇనుగుర్తి, జూన్ 24 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని కోమటిపల్లికి చెందిన సుమారు యాభైమంది రైతుల భూములు కోమటిపల్లి చెరువు, గ్రీన్ ఫీల్డ్ హైవే రహదారి మధ్యలో ఉండగా చెరువు అలుగు నీళ్లు వెళ్లేందుకు గ్రీన్ ఫీల్డ్ హైవే కాంట్రాక్టర్ తూము తీయడం జరిగిందని దీనివల్ల తమ పొలాలకు వెళ్లేందుకు దారిలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు పొలాల వద్దకు యూరియా బస్తాలు, నారు తదితర సామాగ్రి తరలించేందుకు పండించిన పంటను ఇంటికి తెచ్చుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని ప్రస్తుత వర్షాకాలం ఈ సమస్యలు ఇంకా ఎక్కువని పొలాల వద్దకు వెళ్లేందుకు పడవలు వాడాల్సిన పరిస్థితి వచ్చేలా ఉందని ఆరోపిస్తూ కోమటిపల్లి చెరువుకు గ్రీన్ ఫీల్డ్ రహదారి మధ్యలో రైతులకు దారికోసం రోడ్ వేస్తామని హామీ ఇచ్చారని కానీ రహదారి పనులు పూర్తి కావస్తున్నా ఇంతవరకు గ్రీన్ ఫీల్డ్ హై వే యాజమాన్యం కాంట్రాక్టర్ తమ సమస్యను తీర్చకపోవడం దారుణమని తాము తమ పొలాల వద్దకు వెళ్లేందుకు ఇదే దారి అని దారి లేకపోతే తాము వ్యవసాయం చేసేదేట్లా అని

## కోమటిపల్లి రైతుల డిమాండ్

దేశానికి రైతే వెన్నముక అని అధికారులు నేతలు చెప్తున్నా గత సంవత్సరం కాలంగా తాము అనేక మార్లు ఖమ్మం లోని గ్రీన్ ఫీల్డ్ హై వే ప్రధాన కార్యాలయంకు మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ కు ఎన్నో సార్లు చెప్పులరిగేలా తిరిగి అర్జీలు ఇచ్చినా ఫలితం శూన్యమని రైతులు ఆరోపిస్తూ ఇప్పటికైనా తమకు న్యాయం చేయకపోతే ఇక ఆందోళన ఉధృతం చేస్తామని గ్రీన్ ఫీల్డ్ హైవే కాంట్రాక్టర్లు అయిన శ్రీలీల కంస్ట్రక్షన్ యాజమాన్యంలను రైతులకు హెచ్చరిస్తున్నారు. అదే విధంగా గ్రామానికి జీవనధారం అయిన చెరువు రక్షణకు ఉన్న ఫెన్సింగ్ ధ్వంసం చేశారని చెరువు మట్టిని హైవేకు వాడుకొనే తరుణంలో మళ్ళీ అన్ని పున:నిర్మిస్తామని హామీ ఇచ్చిన గ్రీన్ ఫీల్డ్ హైవే యాజమాన్యం హామీని తుంగలో తొక్కి ఆ హామీకూడా నిలబెట్టుకోలేదని మత్స్య సహకార సభ్యులు నీలం వెంకన్న, అల్లి లక్ష్మినారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో బాధితులు బల్లవరం కృష్ణామాచార్యులు, గోసుల ఎల్లయ్య, మామిళ్ల కొమురయ్య, గాడిపల్లి నారాయణ, అల్లి లక్ష్మినారాయణ, పొనుగోటి కొమ్మాలు తదితరులు పాల్గొన్నారు.


EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT RATNA GRAPHICS, 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPP : POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013, PUBLISHED AT H.NO. 3-4-396, NEW RAYAPURA, HANAMKONDA, WARANGAL, TELANGANA - 506001.
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com